


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 41 | మంగళవారం 10 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## వధ్వానీ ఏఐతో వ్యవసాయ శాఖ ఒప్పందం




2లో

వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధ అమలుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ, వధ్వానీ ఏఐ(న్యూఢిల్లీ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ సమక్షంలో




# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

- అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పథకాలు
- క్వాంటమ్ కంప్యూటర్లు ఎగుమతి చేసే స్థాయికి ఏపి
- జిల్లాస్థాయిలో కలెక్టర్లు, మంత్రులు సమన్వయంతో సాగాలి
- అధికారులు, కార్యదర్శులు, మంత్రులతో సీఎం చంద్రబాబు

2లో

ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లీక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. విశాఖలో గూగుల్ తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి.. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి.. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైందిఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలల కోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి.

## రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే



- పాలనచేతకాక...హామీలు అటకెక్కించారు
- హామీల అమలుకు నిలదీస్తూనే ఉంటాం
- భూపాలపల్లి ప్రచారంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

2లో

## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు..

- సీఎంపై వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబుకు బెయిల్
- విడుదలవుతున్న సమయంలోనే మరో కేసు తెరపైకి
- పోలీసులతో దురుసు ప్రవర్తన కేసులో 14 రోజుల రిమాండ్
- ఈ నెల 22 వరకు అంబటికి జ్యుడీషియల్ కస్టడీ
- తిరిగి రాజమహేంద్రవరం జైలుకే అంబటి

2లో



వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఒక కేసులో ఊరట లభించినా, ఆయన జైలు నుంచి ఇప్పట్లో విడుదలయ్యే అవకాశం

## రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

- మున్సిపల్ ఎన్నికల తరవాత పన్నుపోటు
- సిఎం రేవంత్‌పై ఎంపి డికె ఆరుణ ఆరోపణలు

2లో



రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు



2లో

- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- అప్పుడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం
- అధికారులకు డిప్యూటి సిఎం పవన్ కీలక సూచనలు

## క్షేత్రస్థాయిలో పర్యటించండి... విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వదు

- వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం
- హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై కీలక వ్యాఖ్యలు... అధికారులదే బాధ్యత అని హెచ్చరిక
- క్షేత్రస్థాయిలో పర్యటించి పాలన అమలును పరిశీలించాలని మంత్రులకు సూచన
- గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని వెల్లడి
- త్వరలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకురానున్నట్లు ప్రకటన

2లో




## ఎయిర్‌పోర్టులో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన సచిన్

- ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు
- విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన క్రికెటర్ సచిన్ టెండూల్కర్
- ఇద్దరి మధ్య కాసేపు కొనసాగిన ఆత్మీయ సంభాషణ
- అంతకుముందు పార్టీ ఎంపీలతో లాంజ్‌లో సమావేశమైన ముఖ్యమంత్రి

2లో



## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా



- రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం
- ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి

మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు.

2లో

## ఆర్ఎస్ఎస్ వల్లే బీజేపీకి 'అచ్ఛే దిన్'

- శతాబ్ది ఉత్సవాల్లో మోహన్ భగవత్ వ్యాఖ్య
- రామాలయం నిర్మాణంపై ఆర్ఎస్ఎస్ పట్టుదలగా వ్యవహరించిందని వెల్లడి
- ఆలయ నిర్మాణానికి సహకరించిన పార్టీలు లాభపడ్డాయని వివరణ

2లో




## తెలంగాణలో ముగిసిన ఎన్నికల ప్రచారం..




- రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు
- 11వ తేదీన పోలింగ్
- ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్

2లో

# మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఎయిర్‌పోర్టులో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన సచిన్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర మంత్రులతో సమావేశం కోసం ఢిల్లీ వెళ్లిన చంద్రబాబును క్రికెట్ దిగ్గజం, భారతరత్న సచిన్ టెండూల్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీ విమానాశ్రయంలో వీరిద్దరి మధ్య ఈ భేటీ జరిగింది. వివరాల్లోకి వెళితే, రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు పార్టీ ఎంపీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం, ఎయిర్‌పోర్టులోని లాంజ్‌లో ఎంపీలతో కలిసి ఆయన కొద్దిసేపు సమావేశమయ్యారు. అదే సమయంలో విమానాశ్రయంలో ఉన్న సచిన్ టెండూల్కర్.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అక్కడే ఉన్నారని తెలుసుకున్నారు. వెంటనే ఆయన వద్దకు వచ్చి మర్యాదపూర్వకంగా పలకరించారు. ఇద్దరు ప్రముఖులు కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఇది పూర్తిగా ఊహించని, మర్యాదపూర్వక భేటీ అని తెలుస్తోంది. ఎంపీలతో సమావేశం, సచిన్‌తో సంభాషణ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలోని 1 జన్ పథ్‌లో ఉన్న తన అధికారిక నివాసానికి బయలుదేరి వెళ్లారు. తన పర్యటనలో భాగంగా ఆయన పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు.

# అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు..

కనిపించడం లేదు. సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కేసులో గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు ఇవాళ ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వస్తారని అంతా భావించారు. అయితే, ఆయన బెయిల్‌పై విడుదలవుతున్న సమయంలోనే పట్టాభిపురం పోలీసులు మరో కేసులో రంగప్రవేశం చేశారు. గతంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై నమోదైన కేసులో పీటీ వారెంట్‌పై అంబటిని స్పెషల్ జ్యుడీషియల్ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం, ఆయనకు 14 రోజుల పాటు అంటే ఈ నెల 22 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సీఎంపై వ్యాఖ్యల కేసులో ఈ నెల 1న అరెస్టయిన అంబటి, అప్పటి నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటున్న విషయం తెలిసిందే. తాజాగా ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరో కేసులో రిమాండ్ పడటంతో పోలీసులు ఆయన్ను తిరిగి రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. కాగా, అంబటి రాంబాబుపై రాష్ట్రవ్యాప్తంగా సుమారు 36 కేసులు నమోదైనట్లు సమాచారం.

# రాష్ట్రంలో పెరిగిన అత్యాచారాలు ,హత్యలు

రేవంత్‌రెడ్డిపై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.మహబూబ్‌నగర్ చుట్టుపక్కల గ్రామాలు విలీన గ్రామాలుగా కలిశాయని ఎంపీ అరుణ వివరించారు. కార్పొరేషన్ అభివృద్ధి కోసం మాస్టర్ ఎ÷-లాన్ కూడా అవసరం ఉందని చెప్పుకొచ్చారు. పట్టణాల్లో స్లమ్ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవగానే సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అవినీతి రహిత, పారదర్శకమైన పాలన అందించడమే బీజేపీ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి వార్డులో డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించి.. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ మేనిఫెస్టోను ప్రజలకు అనుకూలంగా తయారుచేసి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని డీకే అరుణ పేర్కొన్నారు.

## వధ్వానీ ఏఐతో వ్యవసాయ శాఖ ఒప్పందం

వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, వధ్వానీ ఏఐ డైరెక్టర్ జేపీ త్రిపాఠి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో రైతు కేంద్రీకృత సేవల విస్తరణతోపాటు వ్యవసాయ విస్తరణను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా కృత్రిమ మేధ సాంకేతికతను వినియోగించుకునేందుకు ఈ ఒప్పందం చేసుకున్నట్లు మనజీర్ జిలానీ సమూన్ తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగానికి ఈ ఒప్పందం కీలకమౌతుందన్నారు. ముందస్తు అంచనా విశ్లేషణల ద్వారా పంటల తక్షణ స్థితి, పురుగులు, తెగుళ్లపై హెచ్చరికలు, డేటా ఆధారంగా రైతులకు సలహాలు ఇచ్చేందుకు కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థ పని చేస్తుందని వివరించారు.

## ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగాలి

### ప్రతి ఒక్కరూ ఓటేసేలా చూసుకోవాలి

### పార్టీ నేతలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

మున్సిపల్ ఎన్నికల్లో నేతలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలపై కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్

మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పార్టీ స్థితిగతులపై సీఎం రేవంత్ ఆరా తీశారు. బలహీనంగా ఉన్న మున్సిపాలిటీల్లో పోలింగ్ వ్యూహంపై చర్చించారు. స్థానిక నేతల నేతృత్వంలో పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చూడాలని మంత్రులకు సూచించారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఇవాళ, రేపు ఓటర్లకు నేతలు అందుబాటులో ఉండాలని రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. ప్రతి ఓటరు బూత్ దగ్గరకు చేరుకునేలా చూడాలన్నారు. ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటేసేల చూడాలన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించండి...

## విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు: సీఎం చంద్రబాబు

వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలైతే సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులనే బాధ్యుల్ని చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టిగా హెచ్చరించారు. ప్రభుత్వ పాలసీలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయో తెలుసుకునేందుకు మంత్రులు, కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పాలసీలు సమర్థవంతంగా అమలైతేనే ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అమరావతి సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల రాష్ట్రం 14 శాతం అధిక వడ్డీతో అప్పులు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక క్రమశిక్షణను గాడిలో పెట్టి, రాష్ట్ర క్రెడిట్ రేటింగ్ పెంచడం ద్వారా వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు రుణాలను రీషెడ్యూల్ చేస్తున్నామని వివరించారు. ప్రతి ఐదేళ్లకు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

**ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి** ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు. జూలై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ పూర్తి చేయాలని, 5 లక్షల మంది హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. గర్భిణుల్లో సిజేరియన్లు తగ్గించి, సాధారణ ప్రసవాలు పెరిగేలా అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం 'కేర్ అండ్ గ్రో' కార్యక్రమాన్ని, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలని చెప్పారు. రాష్ట్ర జనాభా నిర్వహణ కోసం మార్చి నాటికి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురానున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యారంగంలో ఒత్తిడి లేని విద్యావిధానం అమలు చేయాలని, పదో తరగతి ఫలితాల్లో మెరుగుదలకు 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరగకూడదని, నూతన ఆవిష్కరణలకు స్వేచ్ఛాయుత వాతావరణం ఉండాలని అభిప్రాయపడ్డారు.

**నీటి సంరక్షణ, అభివృద్ధిపై కీలక సూచనలు** రాష్ట్రంలోని 38 వేలకు పైగా ఉన్న చిన్న నీటిపారుదల చెరువులను పరిరక్షించాలని, భూగర్భ జలాలను 'నీటి బ్యాంకు' తరహాలో వాడాలని సూచించారు. పారిశ్రామిక కాలుష్యంతో జలాలు కలుషితం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అల్లూరి జిల్లా లంబసింగిలో కుంకుమ పువ్వు సాగు, ఏలూరు సమీపంలో కోకో సిటీ ఏర్పాటు వంటి వినూత్న ప్రాజెక్టులకు అవకాశాలున్నాయని, వీటిని ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ వల్లే బీజేపీకి 'అచ్ఛే దిన్'

దేశంలో బీజేపీ అప్రతిహత విజయాలకు ఆర్ఎస్ఎస్ విధానాలే కారణమని, సంఘ్ వల్లే బీజేపీకి అచ్ఛే దిన్ వచ్చాయని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఆర్ఎస్ఎస్ కు అచ్ఛే దిన్ వచ్చాయన్న వ్యాఖ్యలపై భగవత్ స్పందించారు. నిజానికి బీజేపీ అధికారంలోకి రావడానికి, ఆ పార్టీకి మంచి రోజులు రావడానికి కారణం ఆర్ఎస్ఎస్ అని చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం విషయంలో సంఘ్ పట్టుదలగా వ్యవహరించడం, ఈ ఉద్యమానికి సహకరించిన పార్టీలకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. దీంతోపాటు స్వయంసేవకుల కఠోర శ్రమ కూడా ఉందని భగవత్ స్పష్టం చేశారు.

**సావర్కర్‌కు భారతరత్నపై..** హిందూత్వ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్‌కు 'భారతరత్న' ఇవ్వాలనే డిమాండ్‌పై భగవత్ స్పందించారు. అవార్డు కమిటీలో తాను లేనని చెబుతూ.. ఆ కమిటీలో ఉన్న వారిని కలిస్తే ఈ విషయం తప్పకుండా ప్రస్తావిస్తానని చెప్పారు. నిజానికి సావర్కర్ కు భారతరత్న ఇస్తే ఆ అవార్డుకే ఖ్యాతి పెరుగుతుందని చెప్పారు. ఎలాంటి పురస్కారాలు పొందకున్నా కూడా సావర్కర్ కోట్లాది భారతీయుల హృదయాల్లో చక్రవర్తిగా నిలిచారని భగవత్ కొనియాడారు.

**ఉపాధి కల్పనపై..** భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి 'మాస్ ప్రొడక్షన్' (భారీ ఉత్పత్తి) కంటే 'ప్రొడక్షన్ బై మాసెస్' (ప్రజల భాగస్వామ్యంతో ఉత్పత్తి) జరగాలని భగవత్ పిలుపునిచ్చారు. ఒకేచోట భారీగా ఉత్పత్తి చేయడం కంటే ఎక్కువ చోట్ల చిన్న తరహా ఉత్పత్తి జరిపితే వస్తువుల ధరలు తగ్గుతాయని చెప్పారు. అప్పుడు కంపెనీల మధ్య పోటీ ధరలపై కాకుండా వస్తువుల నాణ్యతపైకి మారుతుందని వివరించారు. నాణ్యత బాగుండేలా జాగ్రత్త పడితే మన వస్తువులకు విదేశాల్లోనూ డిమాండ్ పెరుగుతుందని తెలిపారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై..** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతలను స్వాగతించాల్సిన అవసరం ఉందని మోహన్ భగవత్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిపై పట్టు సాధించాలని సూచించారు. అయితే, టెక్నాలజీ అనేది ఉద్యోగాలను హరించేదిగా ఉండకూడదని, ఉపాధికి భంగం కలగకుండా ఏఐని ఎలా ఉపయోగించుకోవాలో మనం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళు_న్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఇంటి దగ్గర ఉన్న హెలిప్యాడ్ భూమిపై ఆరా తీశారు. జగన్ ఇంటి పక్కన ఉన్న హెలిప్యాడ్ కోసం భూమిని బలవంతంగా లాక్కున్నారు.. ప్రైవేట్ వ్యక్తికి దగ్గర కొనుక్కున్న భూమిని హెలిప్యాడ్ కోసం ఇవ్వనంటే.. బెదిరించారు.. అయినా ఇవ్వకపోతే.. 22-ఎలో పెట్టారు.. ప్రైవేట్ ల్యాండ్ ను దుర్మార్గంగా లాక్కున్నారు.. చట్టాలు చేయాల్సిన ముఖ్యమంత్రి, చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తి ప్రైవేట్ వ్యక్తి భూమిని ఇల్లీగల్ గా 22-ఎలో పెట్టాడు.. ఇది పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు.ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా.. పకడ్బందీగా సర్వే పక్రియ చేపడుతున్నాం.. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నాం.. సాగునీటి కోసం ఇప్పటి వరకూ రూ. 24 వేల కోట్లు ఖర్చు చేశాం.. అని చంద్రబాబు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు.

# క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళు_న్నా మన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# రెండేళ్ల తరవాత మళ్లీ అధికారం మాదే

రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.రెండేళ్ల తర్వాత ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తిట్టినోళ్లు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. మా కార్యకర్తల జోలికొస్తే ఊరుకోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు భూపాలపల్లిలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని బరాబర్ అడుగుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ వెంటపడుతూనే ఉంటామని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో గెలిస్తే కల్యాణలక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇస్తానని అబద్ధాలు చెప్పిండని అన్నారు. కానీ ఇప్పుడు మొఖం బాగోలేక అద్దం పగులగొట్టినట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్‌లోనే రైతుబంధు పడేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయనని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. నువ్వు పెట్టినవా తీసేయడానికి.. రెండేళ్లలో ఈ పొట్టోడు ఏం పీకిండని ప్రశ్నించారు. జిల్లాను రద్దు చేస్తే నీ వీపు చింతపండు చేస్తారని హెచ్చరించారు. భూపాలపల్లి జిల్లాను తెచ్చింది అభివృద్ధి చేసింది కేసీఆర్ అని తెలిపారు. సింగరేణి కాంట్రాక్టులను రేవంత్ రెడ్డి తన బామ్మర్దికి కట్టబెట్టిండని పేర్కొన్నారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టామని ఫేక్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు ఉండకూడదని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిప్పు పెట్టి తగులబెట్టారని మండిపడ్డారు. తెలంగాణను ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలని గల్లా పట్టుకుని అడగండని ఓటర్లకు పిలుపునిచ్చారు. తులం బంగారం ఎప్పుడిస్తావని అడగాలన్నారు. రేవంత్ రెడ్డికి ఓటుతోనే కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. బూతుల ముఖ్యమంత్రికి పోలింగ్ బూత్‌లోనే బుద్ధి చెప్పాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అన్ని వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇదిలావుంటే అసలు కాంగ్రెస్ వాళ్లు మసకబడితే నకిలీ తెలుగుదేశపోడు ముఖ్యమంత్రి అయ్యిండని రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జయశంకర్ భూపాలపల్లిలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, నాయకులకు విలువ లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ వాళ్ల మీద పెత్తనం చేసుకో అంతే కానీ కేసీఆర్‌ను ఒక్క మాటంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

# తెలంగాణలో ముగిసిన ఎన్నికల ప్రచారం..

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎల్లుండి పోలింగ్ జరగనుంది. ఈరోజుతో ప్రచారం ముగియడంతో రాష్ట్రంలో మైకులు మూగబోయాయి. ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అనివార్యమైతే ఈ నెల 12న రీపోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. గెలిచిన వారు మరుసటి రోజు వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.

## అడిషనల్ ఎస్పీ జావలికి కృతజ్ఞతలు

### నాకు ప్రాణహాని ఉంది జర్నలిస్ట్ అంజి వాఖ్యలు




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 9 :** జిల్లా అడిషనల్ ఎస్పీ జావలి ఆదేశాల మేరకే తనపై దాడి చేసిన బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగ కృష్ణారెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారని, బాధితుడు ఏపీ టుడే జర్నలిస్టు ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణములో మీడియా ప్రతినిధులతో ఆంజనేయులు మాట్లాడుతూ ఈ విషయంలో సహకరించిన అడిషనల్ ఎస్పీ జావలి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. తనపై దాడి చేసిన వ్యక్తుల ద్వారా తనకు ప్రాణహాని ఉందని భవిష్యత్తులో తనకు ఏది జరిగినా వారే బాధ్యులని అంజి ఆరోపించారు. ఈ విషయంపై ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని అంజి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో సహకరించిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా వారికి సిపిఐ సిపిఎం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యల గుర్తింపు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్






**కర్నూలు నంది పత్రిక......** నగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజా సమస్యలను సకాలంలో గుర్తించవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. నగర పరిధిలోని 34వ వార్డు నిర్మల్ నగర్‌లో సోమవారం ఆయన వివిధ కాలనీల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యానవనాల కోసం కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత విభాగాలు, శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిరక్షించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపులైన్లు ఉండకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి కలుషితానికి అవకాశం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇటువంటి సమస్యలు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే బయటపడతాయని, సం బంధిత అధికారులు ప్రతి రోజు ఉదయం కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు. నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురు రహదారిలో డ్రైనేజీ కాలువ అధ్వాన్నంగా ఉండటంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డిసిపి వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ కృష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ పాల్గొన్నారు.

## ఆరెండ్ల అంగ వైకల్యం అమ్మాయికి జ్ఞాన నిధి సేవా సంస్థ ఆర్థిక సహాయం




**బేతంచెర్ల ఫిబ్రవరి 9 ( నంది పత్రిక)** బేతంచెర్ల పట్టణంలో బేగరిపేట కాలనీకి చెందిన ఆ చిన్నారికి ప్రస్తుతం ఆరేళ్లు. అమ్మా అనలేదు...! అమ్మ నాన్న లేరు..! తల్లి చిన్నప్పుడే మరణించిది. తండ్రి ఊరొదిలి వెళ్లిపోయారు. నోటమాటరాని ఆ చిన్నారి ఆలనాపాలనా అమ్మమ్మ,తాతలైన మల్లేశ్వరి,వెంక టేశ్వర్లు చూస్తున్నారు. వీరు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. చిన్నారి మెదడు ఎదుగుదల లేదు. కాళ్లూ చేతులు వంకర్లు పోయి ఎదుగుదల లేక,మంచానికే పరి మితమైంది. ఆకలైనా, బాధ కలిగినా నోరు తెరిచి చెప్పలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో కూలీ నాలీ చేసుకునే ఆ వృద్ధులకు చిన్నారి వైద్య ఖర్చులు భరించడం భారంగా మారింది. ఆడుతూ పాడుతూ బాల్యాన్ని గడపాల్సిన ఆ చిన్నారి కదల్లేని స్థితిలో ఆరేళ్ల రిషిక మంచానికే పరిమిత మైంది. అమ్మమ్మ, తాతలే సపర్యలు చేస్తున్నారు. చిన్నారి వైద్యం కోసం వృద్ధులు ఇప్పటికే రూ.3 లక్షల వరకు అప్పులు చేశారు.. ప్రస్తుతం పూటగడవడం కష్టంగా మారింది. చిన్నారికి సదరం(దివ్యాంగుల) పత్రం ఉన్నా,పింఛన్ ఇవ్వడం లేదు. కనీసం పింఛ నైనా అందిస్తే చిన్నారి నెలవారి ఔషధాలకు అక్కర కొస్తాయని, ఆ వృద్ధులు విన్నవిస్తున్నారు. వీరు మన జ్ఞాన నిధి సేవా సంస్థను సంప్రదించి సహాయం కోరారు. జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు ఆ పాపకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు జె.తిమ్మయ్య (టీచర్),ఆనంద్, పుల్లయ్య, ప్రసాద్, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛపై దాడి

### వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులా ఎస్ డి పి ఐ అధ్యక్షులు ఆరిఫ్ హుసేన్



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 9 :** ప్రభుత్వ వైఫల్యాలను గురించి ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అంటూ శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఎస్ డి పి ఐ) అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ ఆరోపించారు. సోమవారం బండి ఆత్మకూరులో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. జరిగిన సంఘటనపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. సంత జుటూరు గ్రామంలోని పరుమటూర్ రైతు సేవ సహకార సంఘంలో యూరియా సక్రమంగా అందడం లేదని పలువురు రైతుల అందించిన సమాచారం మేరకు ఏపీ టుడే ఛానల్ లో ఆంజనేయులు వార్తా ప్రచురించడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై కేంద్ర సహకార బ్యాంకుకు చెందిన ఇద్దరు అధికారులు సొసైటీకి విచారణ నిమిత్తమే వస్తున్నారని బ్యాంకు డైరెక్టర్ ఇస్మాయిల్ ఆంజనేయులుకు ఫోన్ చేసి చెప్పారని, దీనితో ఆయన అక్కడకు వెళ్లడం జరిగిందని అన్నారు. ఆంజనేయులు బ్యాంకు కు వెళ్ళగా అక్కడే ఉన్న టిడిపి కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి ఆంజనేయులు చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ నా నా రకాలుగా దుర్భాషలాడి అతనిపై దాడి చేసి కన్నుపై గుద్దడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా సమస్యలను ప్రశ్నించినందుకు జర్నలిస్టుపై దాడి చేయడం అత్యంత దుర్మార్గకరమని అన్నారు. మీడియా స్వేచ్ఛపై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, తిరిగి అతడి పైనే కౌంటర్ కేసును దాఖలు చేయడం సహించ రానిదని అన్నారు. బాధితుడు పై నమోదు చేసిన కౌంటర్ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ కార్యదర్శి తౌసిఫ్, కమిటీ సభ్యులు ఇమ్మాన్,జులుల్లాహ్, ఇంతియాజ్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి విడుదల రజనీ కలిసిన 3,5డివిజన్ వైసీపీ ఇంచార్జ్ లు



**నెల్లూరు ఫిబ్రవరి 9 నంది పత్రిక:** తెలుగుదేశం పార్టీ అక్రమకేసులలో నిందితులు గా చేర్చబడి నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు నందు రిమాండ్ ఖైదీలు గా ఉన్న మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, వారి సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ని మాజీమంత్రి విడుదల రజిని, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాకాణి పూజిత ములాకత్ తో కలిసేందుకు గాను సోమవారం నాడు నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు నందుకు రావడం జరిగింది. అందులో భాగంగా మూడవ డివిజన్ మరియు ఐదవ డివిజన్ ఇన్చార్జిలు అక్కల రెడ్డి నారాయణరెడ్డి, సానా సుబ్బారెడ్డి,11వ డివిజన్ కో ఆర్డినేటర్ శ్రీను మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి విడుదల రజిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి ఆయన కృషి ఎనలేనిది అని పార్టీ కార్యకర్తలకు అందరికీ అండదండగా ఉంటూ ప్రతి ఒక్కరిని కలుపుకుపోతూ నిస్సహాయులైన అభాగ్యులకు అండగా ఉంటూ వైఎస్ఆర్సిపి పార్టీ పేరు ప్రఖ్యాతలను అగ్రస్థానానికి చేర్చే దిశగా ఆయన కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విడుదల రజని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వారు చేసే అన్యాయాలు అక్రమాలను త్రోసికొచ్చుకునేందుకుగాను వైఎస్ఆర్సిపి నాయకులను లేనిపోని అబాండాలు వేసి అక్రమంగా అరెస్టులు చేసి జైలలో ఉంచుతున్నారని ప్రజల పక్షాన ప్రశ్నించే నాయకులు గొంతు లేవనెత్తిన వారిని గొంతును తొక్కిపట్టే విధంగా దుస్సహస్తాలకు పాల్పడుతూ మరీ రోజు రోజుకు దిగజారిపోతున్నారని ఆమె కూటమి ప్రభుత్వ పాలకులపై మండిపడ్డారు.

## ఉపాధి కూలీల పొట్ట కొట్టే 'విబిజి-రామ్-జీ' చట్టాన్ని రద్దు చేయాలి: సిపిఐ డిమాండ్



**ప్యాపిలి-నందిపత్రిక** గ్రామీణ పేదల బతుకులకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం 'విబిజి-రామ్-జీ' వెంటనే రద్దు చేయాలని సిపిఐ నాయకులు మహేష్,వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్యాపిలి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఓ శ్రీవిద్యలకు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనను ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ, 2004లో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదల వలసలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కానీ, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఆ చట్టం పేరు మార్చి, నిబంధనలను కఠినతరం చేస్తూ పేదలను మళ్లీ బానిసత్వంలోకి నెట్టేలా కొత్త విధానాలను తెచ్చిందని విమర్శించారు. పాత చట్టంలో కేంద్రం 90% నిధులు భరిస్తే, కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలు 40% భరించాల్సి ఉంటుంది. దీనివల్ల రాష్ట్రాలపై భారం పెరిగి పథకం కుంటుపడే ప్రమాదం ఉంది. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలనే నిబంధనను ఎత్తివేసి, కేవలం కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతాల్లోనే పనులు కల్పిస్తామనడం అన్యాయమని మండిపడ్డారు. రాష్ట్రాలు కోరినంత నిధులు ఇచ్చే పాత పద్ధతికి స్వస్తి పలికి, కేంద్రమే నిధుల కేటాయింపును నియంత్రించడం వల్ల ఉపాధి కూలీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కొత్త బిల్లుకు వ్యతిరేకంగా మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శ్రీనివాసులు, హమాలీ సంఘం నాయకులు రమేష్, రాము, రాఘవేంద్ర, రాజేష్, నాగన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణి..

**నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ;** నంద్యాల జిల్లా అందుత్వ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలో చాగలమర్రి పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించి వారికి తగిన సూచనలిస్తూ దృష్టిలోపం ఉన్నవారికి కంటి అద్దలు ఉచితంగా నివారణ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య , నాలుగవ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , టీడీపీ యువ నాయకుడు జెట్టి కుమార్ , జెట్టి సాయి , బసవరాజు ,డాక్టర్ రమేష్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దండు సురేంద్ర , ఎఎన్ఎం సి. హెచ్.గ్యార్లెట్ , ఆశ వర్కర్ పుష్పలత , తదితరులు పాల్గొన్నారు.

## పూసులూరు గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన - ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 9 ( నంది పత్రిక )** నంద్యాల మండలం పూసులూరు గ్రామంలోని కోదండరామాలయం వద్ద నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ గారు భూమి పూజలో పాల్గొని రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఎం ఫిరోజ్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారు. నంద్యాల మండలం పరిధిలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. అదే విధంగా ఈరోజు పూసులూరు గ్రామంలో నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ప్రతిపక్ష పార్టీలకు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా మారిందనీ, కూటమి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పూసులూరు గ్రామ టీడీపీ నాయకులు రాం గోపాల్ రెడ్డి, రాం కృష్ణ రెడ్డి, సీతారాం రెడ్డి, రవీంద్ర రెడ్డి, ప్రసాద్ రెడ్డి, విజేయుడు, శేఖర్, వెంకటేశ్వర్లు తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నే అమలు చేయాలి.

### వి.బి.జి రామ్.జి బిల్లును ఉపసంహరించుకోవాలి.



**బేతంచెర్ల ఫిబ్రవరి 9 ( నందిపత్రిక ).** ఉపాధి కూలీలకు నష్టం చేసే వి.బి.జి రామ్.జి చట్టాన్ని రద్దుచేసి, పాత చట్టాన్నే కొనసాగించాలని బేతంచెర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్ యన్నా, సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్ ల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం బేతంచెర్ల ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, ఏపీవో విజయరాణి, డిప్యూటీ తహసీల్దార్ మారుతి, నగర పంచాయతి కమీషనర్ హరి ప్రసాద్ లకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బి.కె.యం.యు, సీపీఐ రాష్ట్ర సమితీల పిలుపులో భాగంగా,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, వికసిత్ భారత్ జి.రామ్.జి. పథకం వల్ల,రాష్ట్రాలపై గతంలో కంటే 30 శాతం అధిక భారం పడుతుందని, అందువల్ల ఉపాధి హామీ పనులు తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2005 సం.లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల, రాష్ట్రాలపై 10 శాతమే భారం ఉండేదని అన్నారు. ప్రస్తుతం గ్రామీణ పేదలకు ఏడాదికి కుటుంబానికి రెండు వందల రోజుల ఉపాధి పనులు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా, ఉపాధి కూలీ రోజుకు 7వందల రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీలో యంత్రాలు, ట్రాక్టర్లను నిషేధించి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నే యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు లేని సమయంలో, గ్రామీణ కష్టజీవులకు ఉపాధిని కల్పించేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన నిర్ణయం చేసి, పాత చట్టాన్నే కొనసాగించాలని, కొత్తగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ జి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నా ఉదయ్, సీపీఐ నాయకులు బాలు, మధు, రవి, ఖదీర్, గోపి, పెంచలయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## క్లాస్‌రూంలో దారుణం..

పంజాబ్‌లోని తరన్ తారన్ జిల్లాలో ఓ లా కాలేజీలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. సోమవారం ఉదయం ఓ యువకుడు తనతో పాటు చదువుతున్న విద్యార్థినిని తరగతి గదిలోనే తుపాకీతో కాల్చి చంపాడు.

# నంద్యాలలో ఘనంగా హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ మరియు మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్







## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 9 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని నేషనల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం హజ్-2026 యాత్రికుల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మరియు నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టీడీపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై, యాత్రికులకు ఉద్దేశించిన వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులను ఉద్దేశించి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ హజ్ యాత్ర అనేది జీవితంలో ఒక పవిత్రమైన ఘట్టమని, యాత్రికులందరూ సౌదీ అరేబియాలో అత్యంత క్రమశిక్షణతో మరియు ఆరోగ్యంగా యాత్రను పూర్తి చేయాలని ఆయన కోరారు. అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం వ్యాక్సినేషన్ తీసుకోవడం తప్పనిసరి అని, ఇది యాత్రికుల రక్షణ కోసమేనని ఆయన వివరించారు. ఈ దిశగా హజ్ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, హజ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విమాన ప్రయాణం నుంచి బస వరకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పవిత్రమైన మక్కా, మదీనా సందర్శన సమయంలో దేశం సుభిక్షంగా ఉండాలని, నంద్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించాలని ఆయన యాత్రికులను కోరారు. ఈ సందర్భంగా యాత్రికులను ఉద్దేశించి డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే అల్లాహ్ అతిథులకు సేవ చేయడం తమ విద్యాసంస్థలకు మరియు హజ్ సొసైటీకి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. నంద్యాల జిల్లా నుండి వెళ్లే ప్రతి యాత్రికుడికి అప్లికేషన్ ప్రక్రియ నుండి యాత్ర ముగిసి తిరిగి వచ్చే వరకు జిల్లా హజ్ సొసైటీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యాత్రలో వాతావరణ మార్పులను తట్టుకోవడానికి మరియు అంతర్జాతీయ నిబంధనల ప్రకారం ప్రతీ యాత్రికుడు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలని, ఆరోగ్య నియమాలను పాటించాలని ఆయన సూచించారు. ఈ క్యాంప్ విజయవంతం కావడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, వ్యాక్సినేషన్ సిబ్బందికి మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఎండి ఫిరోజ్ గారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సి. సుదర్శన్ బాబు, ప్రసన్న లక్ష్మి, నేషనల్ కాలేజీల సెక్రటరి రఫీ అహ్మద్, మౌలానా అబ్దుల్ హాదీ, మౌలానా మహబూబ్ బాషా, హాఫిజ్ షరీఫ్, షబ్బీర్, రఫీ మరియు హజ్ కమిటీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు




## శ్రీ శారదా విద్యాపీఠం విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 9 ( నంది పత్రిక )** నంద్యాల: నంద్యాల పట్టణం 7 వ వార్డు ఫరూక్ నగర్ కు చెందిన శ్రీ శారదా విద్యాపీఠం పేద విద్యార్థులకు నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ నోటు పుస్తకాలను అందజేశారు. సోమవారం నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ శారదా విద్యాపీఠం హెడ్ మాస్టర్ కి ఫిరోజ్ ఈ పుస్తకాలను అప్పగించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ జనవరి ఒకటో తేదీన ఇచ్చిన పిలుపు మేరకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బొకేలు వద్దు - పుస్తకాలు ముద్దు అనే నినాదంతో మంత్రి ఫరూక్ గారు చేసిన సూచనకు నాయకులు, కార్యకర్తలు విశేషంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. నాయకులు అందజేసిన పెన్నులు, పుస్తకాలు, మరియు స్కూల్ బ్యాగులను నేడు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తున్నామని ఫిరోజ్ వివరించారు. ఈ పుస్తకాలు విద్యార్థుల చదువుకు ఎంతో కొంత తోడ్పడతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదా విద్యా పీఠం ప్రధానాచార్యులు వెంకట కృష్ణయ్య, కౌన్సిలర్ కండె శ్యాంసుందర్ లాల్, తెలుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధికార ప్రతినిధి బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త , 7 వ వార్డ్ ఫరూక్ నగర్ ఇంచార్జి సైలాబ్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అజ్మీర్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమం

### డాక్టర్ ముఖేష్: ఆంజనేయులు నాయక్



**శిరివెళ్ల:- (నంది పత్రిక)** సోమవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు డాక్టర్ ముఖేష్ మరియు డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రెండవ మరియు మూడవ త్రైమాసికం గర్భిణీలకు ప్రతినెల 9వ తేదీన అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమము నిర్వహించ బడుతుందని, గర్భిణీలకు ఉచిత పరీక్షలు బిపి ,బ్లడ్ షుగర్ హిమోగ్లోబిన్ ,యూరిన్ ఆల్బుమిన్ ,వి డి ఆర్ ఎల్ హెచ్బీఎస్ ఏజీ ,బ్లడ్ గ్రూపింగ్ హెచ్ఐవి మొదలైన బేసిక్ లాబరేటరీ పరీక్షలు ఎత్తు బరువు మరియు పొట్ట పరీక్షించడం లాంటి సాధారణ పరీక్షలు మరియు చికిత్స నిర్వహించ బడుతుందని తెలిపారు. గర్భిణీల ఆరోగ్య సంరక్షణ మరియు మాతా శిశు మరణాల రేటును తగ్గించడం హైరిస్క్ ప్రెగ్నెన్సీ గుర్తించడం, బర్త్ ప్లానింగ్, చైల్డ్ కేర్ గురించి తెలియజేయడం చికిత్స అందించడం లక్ష్యంగా కార్యక్రమము నిర్వహించ బడుతుందని తెలిపారు. మరియు గర్భవతులకు పోషకాహారం రక్తహీనత ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 40 మంది గర్భిణీలు సేవలు ఉపయోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పిహెచ్ఎన్ సరస్వతి , స్టాఫ్ నర్సులు,ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు గర్భిణీలు మరియు బయట నుండి వచ్చే రోగులు పాల్గొన్నారు. ఈ పరీక్షలను బట్టి హై రిస్క్ ప్రెగ్నెన్సులను గుర్తించి చికిత్స చేయడం అవసరమైతే రిఫరల్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## జర్నలిస్టుల నిరసన సెగలు






**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 9:** ఏపీ టుడే జర్నలిస్ట్ ఆంజనేయులుపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారంలో జర్నలిస్టుల తో పాటు వివిధ ప్రజా సంఘాలకు చెందిన నాయకులు వహించిన నిరసనలు సెగ పుట్టించాయి. బాధితుడు ఆంజనేయులు తో పాటు పాత్రికేయ మిత్రులు కొండయ్య,నాగరాజు, వెంకటసుబ్బన్న, చంద్రబాబు, గిరి, మహబూబ్ బాషా, అలీ, రామరాజు,సుబ్బయ్య లతోపాటు సిపిఐ సిపిఎం పార్టీకి చెందిన నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు, డేవిడ్,రాజు లతోపాటు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్,కార్యదర్శి తౌషిఫ్, ఇమ్మాన్, ఫజులుల్లాహ్, ఇంతియాజ్ ల తో పాటు, వివిధ వివిధ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన పాత్రికేయులు కూడా ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. పాత్రికేయులపై దాడి చేయడం సిగ్గు సిగ్గు అంటూ నినదించారు జర్నలిస్టులు ఐక్యత అంటూ నినాదాలు చేశారు. స్థానిక బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని చేపట్టి అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో పలు సంఘాలకు చెందిన నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టు ఆంజనేయులు పట్ల జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించారు నిజాన్ని నిర్భయంగా రాసే వ్యక్తులపై మీరే దాడులు చేసి అక్రమంగా కౌంటర్ కేసులు నమోదు చేయడం దారుణమని పేర్కొన్నారు అధికార పార్టీలో ఉన్న కొందరు కార్యకర్తలను నాయకులు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. జర్నలిస్టుపై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముమ్మడి నాగ కృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఆధిపత్యం కోసం పత్రికల నోర్లు మూయించాలన్న ఉద్దేశంతో దాడులు చేస్తే భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బాధితుడు పై నమోదు చేసిన కౌంటర్ కేసును వెంటనే ఎత్తివేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ పద్మావతమ్మకు వినతిపత్రం సమర్పించి కౌంటర్ కేసు విషయంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్ట్ సోదరులు ప్రజాసంఘాల నాయకులు ఇచ్చిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తాసిల్దార్ వారికి హామీ ఇచ్చారు.




## కూటమి ప్రభుత్వ దోపిడీపై ఎమ్మెల్సీ ఇసాక్ బాషా ఆగ్రహం



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 9 ( నంది పత్రిక )** గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకాని గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన 71 ఎకరాల 57 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా గారు తీవ్రంగా ఖండించి, ఈ రోజు నంద్యాల్లో జరిగిని స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా గారు మాట్లాడుతూ**గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని చిన్న కాకాని గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో గుంటూరు అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన 71 ఎకరాల 57 సెంట్ల భూమిని స్వాధీనం చేసుకోవడం పూర్తిగా అన్యాయమని తీవ్రంగా ఖండించారు. ఈ తరహా చర్యలు కొనసాగితే రాబోయే రోజుల్లో వక్ఫ్ భూములు, క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన స్థలాలు, ఇతర మతాలకు సంబంధించిన ఆస్తులు కూడా దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అన్యాయ స్వాధీనాలను పూర్తిగా వెనక్కి తీసుకుంటామని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా గారు ధీమాగా ప్రకటించారు. ప్రజల విశ్వాసాన్ని మోసం చేస్తూ,అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల్ మున్సిపల్ చైర్పర్సన్ మబున్నిసా, వైయెస్సార్సీపీ నంద్యాల్ జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్, జిల్లా వైఎస్సార్సీపీ మేధావుల సంఘం అధ్యక్షులు రసూల్ ఆజాద్, వైయెస్సార్సీపీ నాయకులు గన్నీ కరీం, వైయెస్సార్సీపీ కౌన్సిలర్లు ఆరిఫ్, కలాం, బాసిద్, వైయెస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో మర్రిపాడు ఉపాధ్యాయుడి ప్రతిభ.





**మర్రిపాడు ఫిబ్రవరి 09నంది పత్రిక** : రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల లీప్ క్రికెట్ టోర్నమెంట్ నందు చుంచులూరు గ్రామానికి చెందిన మర్రిపాడు ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు పోలూరు నాగరాజు అద్భుత ప్రదర్శనతో అలరించాడు.గుంటూరు కేఎల్ యూనివర్సిటీ నందు ఎన్టీఆర్ జిల్లా జట్టుతో జరిగిన మ్యాచ్ లో 44 బంతులలో 60 పరుగులతో నాటౌట్ గా నిలిచి జట్టును విజయ పదంలో నడిపించాడు.ఈ మ్యాచ్లో 46 పరుగుల తేడాతో నెల్లూరు జిల్లా జట్టు గెలుపొందింది.బ్యాటింగ్ తో పాటు కీపింగ్ లో అద్భుత ప్రతిభ చూపిన నాగరాజుకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## మంత్రి ఆనంకి ధన్యవాదాలు తెలిపిన మల్లు స్వాతి రెడ్డి



**మర్రిపాడు ఫిబ్రవరి 09నంది పత్రిక** : మర్రిపాడు మండలం కంపసముద్రం గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు గ్రామంలో నూతన పోలేరమ్మ దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి అంగన్వాడి జిల్లా సాధికారిక అధ్యక్షురాలు మల్లు స్వాతి రెడ్డి విజ్ఞప్తి చేయగా మంత్రి ఆనం ఆమోదించారు.. నూతన ఆలయ నిర్మాణానికి శ్రీవాణి పథకం ద్వారా నిధులు మంజూరు చేయవలసిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు..దీంతో గ్రామ ప్రజల తరపున మల్లు స్వాతి రెడ్డి మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## మూగజీవాల పట్ల మమకారం:

### 12 ఏళ్లుగా చీమలకు 'అన్నదాత'గా సుంకయ్య!

**చీమల ఆకలి తీరుస్తున్న అభినవ దానకర్ణ సుంకయ్య**

**రోజుకో కిలో రవ్వ, చక్కెర వేల సంఖ్యలో చీమల ఆకలి తీరుస్తున్న వైనం**



**నందిపత్రిక -ప్యాపిలి** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి తోటి మనిషినే పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయి. కానీ, తన చుట్టూ ఉన్న అతి చిన్న జీవుల ఆకలిని గుర్తిస్తూ, గత పుష్కర కాలంగా ఒక వ్యక్తి చేస్తున్న సేవ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆయనే సుంకయ్య.

నిరంతరాయంగా 12 ఏళ్ల ప్రస్థానం సుంకయ్య గత 12 సంవత్సరాల నుంచి ఒక క్రమశిక్షణతో కూడిన యజ్ఞంలా ఈ సేవను కొనసాగిస్తున్నారు. ఎండైనా, వానైనా ఒక్క రోజు కూడా విరామం ఇవ్వకుండా చీమలకు ఆహారాన్ని అందించడం ఆయన దినచర్యలో భాగమైపోయింది. చక్కెర, ఉప్మా రవ్వతో 'దాన' చీమలు ఎక్కడ ఉన్నా వెతుక్కుంటూ వెళ్లి, వాటి పుట్టల వద్ద,అవి సంచరించే మార్గాల్లో చక్కెర మరియు ఉప్మా రవ్వను కలిపి దానగా వేస్తారు. ఉప్మా రవ్వ చీమలకు మంచి ఆహారంగా ఉపయోగపడుతుంది. చక్కెర మిశ్రమం వల్ల చీమలు త్వరగా ఆకర్షితమై ఆహారాన్ని సేకరించుకుంటాయి."భగవంతుడు సృష్టించిన ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. చిన్న జీవులకు ఆహారం పెట్టడం వల్ల మనసుకి ఎంతో ప్రశాంతత లభిస్తుంది. అవి పెట్టే దీవెనలే నన్ను ఆరోగ్యంగా ఉంచుతున్నాయి... సుంకయ్య

**సమాజానికి స్ఫూర్తి** సుంకయ్య చేస్తున్న ఈ పని చూసి స్థానికులు ఆయన్ను 'చీమల అన్నదాత'గా పిలుచుకుంటున్నారు. ఆర్భాటాలు, ప్రచారాలకు పోకుండా నిశ్శబ్దంగా ఆయన చేస్తున్న ఈ సేవ, ప్రకృతి పట్ల ప్రేమను కలిగి ఉండాలని చాటిచెబుతోంది. రాబోయే తరాలకు ఆయన ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## సిరివెళ్ల మండల స్టేషన్కు కొత్తగా వచ్చిన సిఐ రామును మరియు ఎస్సై మధుసూదన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దివ్యాంగుల నాయకులు.



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలో ఉన్న స్టేషన్కు కొత్తగా వచ్చినటువంటి సీఐని మరియు ఎస్సైని దివ్యాంగుల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపకులు జజ్జూరి మరియదాసు మరియు ఇండియా హ్యూమన్ రైట్స్ దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల అధ్యక్షులు భాష రుద్రవరం మండల అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ బాల ఎల్లప్ప కొత్తూరు సత్తార్ ప్రజాసంఘాల నాయకులు రమణ పాల్గొనడం జరిగింది..

## అందుబాటులో కిసాన్ డ్రోన్లు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 9:** రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోన్లు రానున్నాయని బండి ఆత్మకూరు మండలం వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో యాప్ ద్వారా కిసాన్ డ్రోన్ ల వినియోగాన్ని వ్యవసాయాధికారి పరిశీలించారు. క్యాబ్ బుకింగ్ తరహా లోనే డ్రోన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన పేర్కొన్నారు. క్యాబ్ బుక్ చేసుకున్నంత సుల భంగా వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్ సేవలు బుకింగ్ చేసుకోవచ్చని, డ్రోన్ సేవలతో పురు గుల మందులు, ఎరువులు విత్తనాలు, వ్యవసాయ భూముల పై చల్లుకునే సౌకర్యం ఉంద న్నా రు. దీనివల్ల సమయం కూలీల వ్యయం గణనీయంగా తగ్గుతుందని అన్నారు.రైతులు ప్లే స్టోర్లో అందు బాటులో ఉన్న యుబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ డ్రోన్ సేవలను పొందవచ్చు అని అన్నారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో అనేక వ్యవసాయ సేవలు పొందే వీలు ఉందని అన్నారు రైతులకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా ప్రతి గ్రామంలో అద్దెకు డ్రోన్ సేవ లు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాలలో కిషన్ డ్రోన్ సేవల గురించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తరణ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటువీఏఏ శ్రీనివాస్‌రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాల్సిందే!







## సిపిఐ బికేఎంయు డిమాండ్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు చేయడం నిరసిస్తూ..

## సిపిఐ -దీఖవీఖ ఆధ్వర్యంలో ఏపీ ఓ కార్యాలయం వద్ద ధర్నా

## వి బి జి రామ్ జి పథకం తీసుకురావడం అంటే మళ్లీ వలసలు ఆత్మహత్యలు శరణ్యమే!

పోరుమామిళ్ల ఫిబ్రవరి 09నంది పత్రిక : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మార్పులు చేసి కుట్రపూరితంగానే వ్యవసాయ కూలీలకు పనులు లేకుండా చేయాలని చూస్తున్నదని బూటకపు మాటలు చెబుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(దీఖవీఖ) సంయుక్తంగా ఏపీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ మాట్లాడుతూ . ఈ దేశంలో రాష్ట్రంలో వలసలు ఆత్మహత్యల నివారణ కోసం ఎన్నో పోరాటాల ఫలితంగా 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం హయాంలో వామపక్షాల కృషితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి నచ్చకపోవడంతో ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి పేరు మాత్రమే మార్చారని అందరూ భావిస్తున్నప్పటికీ నేడు కొత్తగా తీసుకొచ్చిన బిల్లు వల్ల మళ్ళీ ఇతర రాష్ట్రాలకు దేశాలకు వలసల బాట పట్టాల్సిన పరిస్థితి వస్తున్నదని ఎందుకంటే గత పాలకులు ఈ రాష్ట్రంలో 10 శాతం నిధులు కూడా ఉపాధి హామీకి ఖర్చు చేయలేదని నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లులో 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని బిల్లులో ప్రవేశ పెట్టడం చూస్తుంటే నిజంగా వ్యవసాయ కూలీలకు న్యాయం జరుగుతుందా అనే అనుమానం వస్తున్నదని ఈ సత్యం అమలైనప్పటి నుంచి కూడా పూర్తిస్థాయిలో 100 రోజు పనులు 300 రూపాయల కంటే కూలి పడిన తగలలో లేవని నేడు కేంద్ర ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తున్నట్లు ప్రచార ఆర్భాటం చేస్తున్నారు తప్ప మరొకటి కాదన్నారు నిజంగా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి ఒక్కరికి పని కల్పించి పనిచేసిన ప్రతి వ్యవసాయ కూలీకి రోజుకు 800 రూపాయలు గ్యారంటీగా ఇస్తామని చట్టంలో పొందుపరిస్తే వ్యవసాయ కూలీలు సంతోషిస్తారని అది కాకుండా కుట్రపూరితంగా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తే క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఢిల్లీ నడిబొడ్డులో సైతం ఉద్యమం చేపట్టాల్సిన పరిస్థితి వస్తాయని ఇంత అడ్డగోలుగా దుర్మార్గంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సాక్షిగా బిల్లు ప్రవేశపడితే రాష్ట్రంలోని కూటమి ఎంపీలు గాని రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ కేంద్ర ప్రభుత్వం తప్పు అని ఒక్క మాట కూడా అనడం లేదన్నారు ఈ ఉపాధి హామీ చట్టానికి రాజకీయ రంగులు పూలమకుండా వ్యవసాయ కూలీలకు అభివృద్ధి ధ్యేయంగా ఏ బిల్లు అయినా చట్టమైన ఉండాలని ఆయన హితవు పలికారు కాంగ్రెస్ వాళ్లు కదా ఈ పథకాన్ని ప్రారంభించింది అని బిజెపి వారు అనుకుని కూలీలకు తిరుగుబాటు తప్పదని వారుహెచ్చరించారు . పోరుమామిళ్ల మండలంలో కూలీలకు సరైనటువంటి ఉపాధి లేకపోవడంతో కువైట్ కత్తరు పొరుగువున్న కేరళ తమిళనాడు కర్ణాటక ప్రాంతాలకు వలసలు పోతున్నారని దిక్కుతోచని వ్యవసాయ కార్మికులు అప్పులు చేసుకొని వాటిని కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇప్పటికే కూలీ పనులు లేక అప్పు ఇచ్చే వారు కూడా లేకపోవడంతో కనీసం మాకు కరువు పని అనేది చేదోడు వాదోడుగా ఉంటుందని భావిస్తున్న ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం మోసగించడం సరికాదని మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కూడా వ్యవసాయ పనులు త్వరితగతిన ప్రారంభించి ప్రతి వ్యవసాయ కూలీకి వందరోజుల పని కల్పించాలని ఇప్పటికే పని చేస్తున్న ప్రాంతాలలో ఎలాంటి టెంటు గాని మంచిర్యాల సౌకర్యం గాని ప్రాథమిక చికిత్స కోసం అవసరమైన మందులు కానీ ఏర్పాటు చేయటం లేదని అదేమిటంటే నిధులు లేవని చెబుతున్నారని కాబట్టి కేటాయించి పథకం నిర్దిష్టంగా అమలు కోసం కృషి చేయాలని ఆయన కోరారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పి.వి.రమణ మండల కార్యదర్శి బి.రవికుమార్ వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా నాయకులు జాకోబు షాహిదా గురమ్మ సిపిఐ మండల నాయకులు ఎం ప్రసాద్ సఫా,విశ్వాసమ్మ నారాయణ గురమ్మ రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

## -నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు 45 రోజుల శిక్షణ
## -మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి, నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):రాష్ట్రంలో నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉచిత శిక్షణకు సంబంధించిన వివరాలను మంత్రి ఫరూక్ వెల్లడించారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ద్వారా మైనారిటీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నీట్, ఈఏపీ సెట్ ల పోటీ పరీక్షల్లో ఉన్నతమైన మార్కులను సాధించి, మంచిర్యాంకులతో వైద్య, ఇంజనీరింగ్,

వ్యవసాయ, ఫార్మా తదితర అండర్ గ్రాడ్యుయేషన్ ( యూజీ కోర్సులు) కోర్సుల్లో అడ్మిషన్ పొందేందుకు వీలుగా మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణను ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో 45 రోజుల పాటు అందించడం జరుగుతుందన్నారు.నీట్, ఈఏపీ సెట్ ల శిక్షణలో నిష్ణాతులైన అధ్యాపకుల చేత బోధనా తరగతులు నిర్వహించడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సీఈడీఎం వెబ్ సైట్:: లేదా విజయవాడ సీఈడీఎం కేంద్ర కార్యాలయం లో సంప్రదించా లన్నారు.అలాగే ఫోన్ నెంబర్: 0866-2970567, మొబైల్ నెంబర్ :73867 89966 సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు.

# అధికార దౌర్జన్యంతో వంద ఎకరాల ప్రభుత్వ భూమిని అనుభవిస్తున్న వారిపై విచారణ జరపాలి




## -ప్రజా పరిష్కార వేదికలో సిపిఐ ఫిర్యాదు
## -సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా సంజామల మండలం లోని పేరు సోముల, ఎస్ దత్తపురం గ్రామాలకు చెందిన సుమారు వంద ఎకరాల ప్రభుత్వ భూమిని గత సంవత్సరాల నుండి ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు అలాగే దాయాదుల పేర్ల మీద ఒకే వ్యక్తి స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని అందువల్ల ఆ వ్యక్తిపై మరియు కుటుంబాల సభ్యులపై చొరవ తీసుకుని విచారణ జరపాలని అలాగే వారికి ఇచ్చిన పట్టాలను రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు సహాయ కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్ లు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పై సమస్యపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకుల. చిన్న బాబు అనే వ్యక్తి రెండు గ్రామాలకు చెందిన వంద ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారం అడ్డం పెట్టుకుని అనుభవించడం “నేరా రహిత“ తప్పిదమన్నారు. అసైన్మెంట్ కమిటీలో పేర్లు పెట్టుకుని అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కోనేరు రంగారావు భూ కమిషన్ ప్రకారం భూమిలేని నిరుపేద కుటుంబాలకు రెండున్నర ఎకరాల భూమిని ఇవ్వాలని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. ప్రధానంగా మండలంలోని పేరు సోముల,ఎస్.దత్తపురం గ్రామలలోని“ఖాతా నంబర్లు “222,305, 311,221,126,219 1371,1373, 1378, 1379,1461,1042,2052 నంబర్లకు సంబంధించిన పట్టాలను రద్దు చేయాలని అలాగే అర్హులైన భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి స్వాధీన పరుచుకున్న వ్యక్తిపై న్యాయ విచారణ జరిపి అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు కే భాస్కర్. సంజామల రైతు సంఘం నాయకులు అబ్రహం.రాజశేఖర్. సిపిఐ కొలిమిగుండ్ల మండల కార్యదర్శి సూర్యనారాయణ. సిరివల్ల మండల కార్యదర్శి మధు. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడాకారిణి




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):ఈనెల 8 వ తేదీన నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆవరణలోని శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగినటువంటి నంద్యాల జిల్లా స్థాయి చదరంగ పోటీలలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడాకారిని ఏ లక్ష్మీ గీతిక పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాలో మూడవ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనది ఈ పోటీలు నంద్యాల డిస్టిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినవి త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ నెరవాటి రోహిత్ ఛైర్మెన్ ఆనందగుప్తా ప్రిన్సిపాల్ మొమీన్ ఫరాయతుల్లా ఏ లక్ష్మీ గీతికను అభినందించారు.




# బండల ఈశ్వర్ నుండి నాకు ప్రాణహాని ఉంది
## నన్ను కాపాడండి: బాధితుడు కే. రాజ్ కుమార్ ఆవేదన



నంది పత్రిక-డోన్ తనను చంపేందుకు కుట్ర పన్నారని, బండల ఈశ్వర్ అనే వ్యక్తి నుండి తనకు ప్రాణహాని ఉందని త్రివర్ణ కాలనీకి చెందిన రాజ్ కుమార్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై ఈ నెల 4వ తేదీ ఉదయం 8:13 గంటలకు డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న అమ్మ హోటల్ వద్ద ఆయన టీ తాగుతుండగా, బండల ఈశ్వర్ నలుగురు గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి అక్కడికి వచ్చి తన వైపు కోపంగా వేలు చూపిస్తూ పరుష పదజాలంతో దూషించడమే కాకుండా, గతంలో రమేష్ అనే వ్యక్తికి పట్టిన గతే నీకు పడుతుందని, నిన్ను కూడా చంపేస్తామని బహిరంగంగా బెదిరించినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఈ ఘటనను స్థానికులు కరీం,శివలింగం కూడా గమనించారని తెలిపారు.ఈ విషయంపై రాజ్ కుమార్ డీఎస్పీ ను కలిసి ఫిర్యాదు చేశారు. డీఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సిబ్బంది సీసీ కెమెరాలను పరిశీలించగా, సదరు ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. దీంతో పోలీసులు ఫిర్యాదు చేయాలని సూచించారు. “నేను ఒక నిరుపేద దళితుడిని. బండల ఈశ్వర్ కావాలనే మనుషులను పిలిపించి నన్ను చంపాలని చూస్తున్నాడు. నాకు ఏ హాని జరిగినా దానికి బండల ఈశ్వరే బాధ్యుడు“ అని రాజ్ కుమార్ స్పష్టం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి బండల ఈశ్వర్ మరియు అతనితో ఉన్న ఇతర వ్యక్తులపై కేసు నమోదు చేసి, తనకు రక్షణ కల్పించాలని ఆయన విన్నవించారు.

# జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమం




మర్రిపాడు ఫిబ్రవరి 09నంది పత్రిక : నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయ కృష్ణాపురం లో సోమవారం నాడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ ప్రేరణ కార్యక్రమం మినిస్ట్రీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయ కృష్ణాపురం లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయా పాఠశాల స్థాయిలో ముందుగా ఎంపిక కాబడ్డ ఒక బాలిక, మరియు ఒక బాలుడు మొత్తం 35 మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమైన అంశం వికసిత్ భారత్,మై కాంట్రిబ్యూషన్ టు నేషన్, ఆత్మ నిర్భరత్ కార్యక్రమాలు ప్రధాన అంశాలుగా ఉన్నాయి. వ్యాసరచన, కథారచన, చిత్రలేఖనం ,గానం అంశాలలో ఈ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి ఈ. ధనలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే పోటీ తత్వాన్ని అలవరచు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అంశాలైన స్వాభిమానం, శౌర్యము మరియు సాహసము, పరిశ్రమ సమర్పణ, కరుణ, సేవ, వివిధత , ఏకత- ఈ అంశాలను అలవర్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులలో ఇద్దరిని ఎంపిక చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చదివిన గుజరాత్ లోని వాద్ నగర్ కు పంపించడం జరుగుతుంది. వారు అక్కడ ఒక వారం రోజులు పై అంశాలపై శిక్షణ తీసుకొని విలువలతో కూడిన పౌరులుగా ఎదుగుతారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ ఇన్ ఛార్జ్ కె. పార్వతి ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమ వివరాలను తెలియజేశారు.




# ఓంకారం, కృష్ణ నందులలో వసతులు

బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 9: ఓంకారం కృష్ణ నంది పుణ్యక్షేత్రాలలో భక్తులకు వసతులు కల్పించాలని సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఏ కోడూరు గ్రామానికి చెందిన నాగ కాంత రెడ్డి ఈ విషయంపై జిల్లా రెవెన్యూ అధికారి రామ్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఓంకార పుణ్యక్షేత్రంలో మరుగుదొడ్ల సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కృష్ణ నందిలోని కోనేరు అపరిశుభ్రంగా ఉందని కూడా బాగు చేయించాలని డిఆర్ఓకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. రెండు దేవస్థానాలలో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని నాగ కాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# చేర్యాల పట్టణ అభివృద్దే నా లక్ష్యం

## ముస్త్యాల అరుణ బాల్ నర్సయ్య 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి



సిద్దిపేట,ఫిబ్రవరి 09 చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ, బలపరిచిన 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముస్త్యాల అరుణ బాల నర్సయ్య, ఎన్నికలలో భాగంగా ఆరో వార్డు పరిధిలో ఉన్న ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరితో అనురాగ ఆప్యాయంతో ఆధార అభిమానాలతో పలకరిస్తూ ఎన్నికల్లో ఓటర్లు కారు గుర్తకు ఓటు వేసి గెలిపించి తమను ఆశీర్వదించమని కోరారు.నిస్వార్థ సేవకురాలుగా ఉంటానని ఆరవవార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.వారు మాట్లాడుతూ.. ప్రజలకు ఏ సమస్య ఉన్న ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరిస్తానని చేర్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చేర్యాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానంటూ “మీ ఓటు నా బలం మీరే నా బలగం“ అని అన్నారు.ఆరో వార్డులో ఉన్న సమస్యలను సి.సి రోడ్లు గాని డ్రైనేజ్ వ్యవస్థను, వీధి దీపాలు, రేషన్ కార్డుల మంజూరు. పెన్షన్ల మంజూరు ప్రత్యేక దృష్టి,పెట్టి అన్ని రంగాలుగా 6వ వార్డు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాల అకాడమి పాఠశాలలో ఘనంగా పుస్తక విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శనలు






**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో సోమవారము " పుస్తక విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శన" ను ఏర్పాటు చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ రవీంద్రనాథ్ కరస్పాండెంట్ మాధవీలత ముఖ్య అతిధులుగా పాల్గొని నేటి సమాజానికి మరియు యువతకు పుస్తక సమీక్షలు చాలా అవసరమని, యువతను, సమాజాన్ని చైతన్య పరుచుటకు " పుస్తక పఠనం చాలా ఉపయోగకరము. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు పాఠశాల చిన్నారులు పాల్గొనడము జరిగినది.

## ఉపాధి హామీ కూలీలకు నష్టం చేసే వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

### ఎన్ఆర్ఈజీఎస్ పేరుతోనే పాత చట్టాన్ని కొనసాగించాలి.సిపిఐ..



**బనగానపల్లెఫిబ్రవరి 9నందిపత్రిక** భారత కమ్యూనిస్ట్ పార్టీ, బికేఎంయు ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సీపీఐ మండల కార్యదర్శి శివయ్య ఆధ్వర్యంలో సోమవారం బనగానపల్లె జాతీయ ఉపాధి హామీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏపీఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తెస్తూ చేసిన జీవోను రద్దు చేయాలని ఉపాధి హామీ కార్యాలయం ముందు నిరసన చేశారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన మెమరాండము ను ఏపీఓ కు సమర్పించారు. కేంద్రం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్రమే 90 శాతం నిధులు భరించి పాత చట్టాన్ని అమలు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించి పని అడిగిన వెంటనే పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఉపాధి కూలీలకు పని కల్పించలేని పక్షంలో సంవత్సరంలో 12 వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియ ఇవ్వాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు శివ నాగయ్య ఖాదర్ సుబ్రహ్మణ్యం కుళాయి స్వామి సుబ్బయ్య ఆశ వర్కర్ సంగం కార్యదర్శి వేదావతి మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు ఎల్లేశ్వరమ్మ వెంకట లక్ష్మమ్మ రామలక్ష్మమ్మ పద్మావతి ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మతేష్ ఎం నాగరాజు హోటల్ రాముడు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## జనాల గూడెం బాధితులకు అండగా పి. వి రావు.మాల



**కొత్తపల్లి - నంది పత్రిక :** గత నెలలో అగ్రవర్ణాల కుట్రలో భాగంగా అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది. బాధితులకు అండగా పి. వి రావు. జనాల గూడెం బాధితులకు అండగా ఉంటామని భరోసాని ఇచ్చిరు న్యాయపరంగా బాధితులకు అండగా ఉంటామన్నారు అనంతరం జనాల గూడెం బాధితులకు కొంతమంది దాతల సహకారంతో నిత్యవసర వస్తువులు కూరగాయలు అందించడం జరిగింది. కార్యక్రమంలో అబ్రహం. కలబండి చిన్న అంకన్న. కలబండి.నాగరాజు దేవ నాగరాజు, మాధవరం రంగస్వామి. రంగయ్య. మల్రెడ్డి రవికుమార్. మధు.అరే రాజు.తదితరు పాల్గొన్నారు




## 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్

'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతాశిశు ఆరోగ్యం, పెరుగుదల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణ, సంజీవని ప్రాజెక్టు, పౌష్టికాహారంపై సోమవారం సీఎం చంద్రబాబు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మాతాశిశువులకు పౌష్టికాహారంతోపాటు సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందేలా చూడాలి. సాధారణ ప్రసవాలు పెరిగేలా, సిజేరియన్లు తగ్గేలా చూడాలి. 60 ఏళ్లు దాటితే ఏ పనీ చేయలేమన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి. వివిధ వర్గాలతో అధికారులు మాట్లాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్ర కార్డులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే ఏడాది ఎయిడ్స్ ఫ్రీ ఏపీగా డిక్లేర్ చేస్తాం.

## ప్రతిభ అవార్డుకు ఎంపికైన కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఫిబ్రవరి 9 :** కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు రేవంత్ కుమార్, చరణ్, అజి జున్నిస లను ఎస్వీ యూనివర్సిటీ ప్రతిభ అవార్డులకు ఎంపిక చేసినట్లు కళాశాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ రాజ్ మాట్లాడుతూ... తమ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ అవార్డుకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి మాట్లాడుతూ... తమ కళాశాలలోని విద్యా ర్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు వివిధ అవకాశాలను అందిస్తున్నామని విద్యార్థులు సద్విని యోగం చేసుకొని విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళా శాల వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశ్రమల అనువర్తనాలపై శిక్షణ




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):**శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్), నంద్యాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో "డీప్ లెర్నింగ్ ఎసెన్షియల్స్: మోడల్స్, ఆర్కిటెక్చర్స్ అండ్ అప్లికేషన్స్" అనే అంశంపై ఒక వారం రోజుల వర్క్షాప్ను నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ వర్క్షాప్ 2026 ఫిబ్రవరి 9 నుండి 14 వరకు నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ఇండియన్ సర్వర్స్ సంస్థ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సాయి సతీష్ రిసోర్స్ పర్సన్గా పాల్గొని, డీప్ లెర్నింగ్లోని మౌలిక సూత్రాలు, ఆధునిక మోడల్స్, ఆర్కిటెక్చర్లు మరియు వాటి పరిశ్రమల అనువర్తనాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,"కృత్రిమ మేధస్సు మరియు మెషిన్ లెర్నింగ్ రంగాలు భవిష్యత్ ఇంజినీరింగ్ విద్యలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇటువంటి వర్క్షాప్లు విద్యార్థుల్లో పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడతాయి" అని అన్నారు. అలాగే విభాగాధిపతి డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, "డీప్ లెర్నింగ్ అనేది కేవలం సిద్ధాంత పరమైన అంశం కాదు. ప్రాక్టికల్ అప్లికేషన్లతో కూడిన శిక్షణ ద్వారా విద్యార్థులు పరిశోధన మరియు పరిశ్రమ రంగాలకు సిద్ధమవుతారు" అని తెలిపారు. ఈ వర్క్షాప్ను స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమం సెమినార్ హాల్లో జరుగనుంది. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్గా పి. జేకబ్ విజయ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఈ వర్క్షాప్ విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## సమాజానికి సేవ చేసినప్పుడే మనిషికి విలువ

### వైసిపి నేత జక్కయ్య

### చర్చి నిర్మాణానికి 20,000 ఆర్థిక సాయం.



**మంత్రాలయం ఫిబ్రవరి 9,** :సమాజానికి సేవ చేసినప్పుడే మనిషికి విలువ ఉంటుందని వైసీపీ బూదురు గ్రామ నేత బుజ్జిగా మీనిగి జక్కయ్య అన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని బూదురు గ్రామంలో తన స్వగృహంలో, యెమ్మిగనూరు మండలం సోగునూరు గ్రామంలో సిఎస్ఐ సంఘం నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి 20000 ఆర్థిక సాయం సంఘ పెద్దలు ప్రకాశం పాలరాజు ప్రసాద్ దేవసాయం దానియేలు కర్రెనులకు అందజేశారు. ఆ గ్రామానికి చెందిన సంఘ పెద్దలు జక్కయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## నందవరం చౌడేశ్వరి దేవస్థానం హుండీ లెక్కింపు



**బనగానపల్లె ఫిబ్రవరి 9నందిపత్రిక** నందవరం చౌడేశ్వరి దేవతా దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. మొత్తం నగదు రూ. 20,90,846 రాగా. హుండీల ద్వారా వచ్చిన బంగారు వస్తువులు 17 గ్రాములు, వెండి వస్తువులు 560 గ్రాములు భక్తులు అమ్మవారికి సమర్పించుకున్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమం లో అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి . శ్రీనివాస రెడ్డి , దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శ్రీ హరిశ్చంద్ర రెడ్డి ఆలయ ఛైర్మన్ పి. రామసేతు నాగార్జున రెడ్డి మరియు ఆలయ సిబ్బంది, నందవరం గ్రామీణ బ్యాంక్ క్యాషియర్లు జి. రామ లింగేశ్వరుడు మరియు హుస్సేన్ బాబు నంద్యాల బాలాజీ సేవ సమితి సంఘం వారు పాల్గొన్నారు.



## వడ్డెర సమస్యలు పరిష్కరించండి



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):**ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ వడ్డెర సమస్యల పైన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు లో వడ్డెరలు జరుగుతున్న అన్యాయాలపైన దానితోపాటు మన నంద్యాలలోని రామాలయం దగ్గర ఉన్నటువంటి వడ్డెర వడ్డెర కులానికి చెందిన కొట్టం కావడంతో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చే ఇచ్చి మీడియాతో వడ్డెర్ల సమస్యల పైన మాట్లాడడం జరిగింది . నాలుగు నెలల ఇతనే ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సాయం గాని అందలేదు అందలేదు. రాజకీయ పార్టీలు ప్రభుత్వ అధికారులు ఇంతవరకు ఆ ఇంటికెళ్లి తొంగి కూడా చూడలేదు వడ్డెల్లవి ఓట్లు లేవా నంద్యాల జిల్లాలో 2 లక్షల వడ్డరులు ఓటర్లు ఉన్నారు. కానీ ఇంతవరకు ఏ కుటుంబానికి కూడా ఒక సెంటు స్థలం ఇవ్వలేదు ఒక ఇల్లు కూడా ఇవ్వలేదు ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నాయి వడ్డెర్ల స్థితిగతుల గురించి ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోకుండా వడ్డెరలను కరేపాకుల వాడుకుంటున్నారు గాని కరేపాకును అన్ని కూరలలో వాడుతారు దాని గమనించాలి కానీ దాన్ని చూసి తెలియక చాలామంది తీసిపారేస్తున్నారు. కాబట్టి మేము డిమాండ్ చేసేది ఏమిటంటే మాకు ప్రభుత్వ పథకాలు కూడా ఇంతవరకు ఏ కుటుంబం కూడా అందినట్టు దాఖలు లేవు. ఓట్లు వస్తే అప్పుడే వడ్డే వాళ్ళు రాజకీయ పార్టీలకు గుర్తుకొస్తారు కాబట్టి నంద్యాల జిల్లాలో రామకృష్ణ స్కూలు కాడ వడ్డెర కుటుంబానికి చెందిన ఇల్లు కాలి నాలుగు నెలలు అవుతున్న కూడా ఆ కుటుంబం రోడ్డు మీద నిద్దర చేయాల్సిన పరిస్థితి నెలకొంది సర్వం కోల్పోయినారు కాబట్టి త్వరలో ఆ కుటుంబానికి ఇండ్లు సాంక్షన్ చేసి ఆర్థిక సాయం కింద కొంత అమౌంట్ను ఇవ్వాలని వడ్డెర సంఘం నాయకులు జిల్లా నాయకులు ఆలకుంట్ల మధు వడ్డే సంపంగి మద్దిలేటి గొడ్డలి శంకరు వడ్డే సంపంగి జమ్ములయ్య ఇరగదిన్నె వడ్డే దుర్గ వడ్డే నాగేంద్ర సంపంగి దుర్గాప్రసాద్ సంపంగి దేవరాజు సంపంగి మధు సంపంగి మహేష్ వీరన్ తదితరులు పాల్గొని డిమాండ్ చేశారు .

## కిలోమీటర్ల బోర్డు తక్షణమే శివరాత్రి లోపల ఏర్పాటు చేయాలి



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):**ప్రజలకు ప్రభుత్వానికి వారధి బిజెపి జనతా వారధి జిల్లా అధ్యక్షులు అభి రుచి మధు నాయకత్వంలో ప్రతి సోమవారం జరుగు పీజీఆర్ఎస్ కొన్ని వినతి పత్రాలను కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా డిఆర్ఓ రాము నాయక్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా చెరువు కట్ట దగ్గర మహానందికి వెళ్ళు దారి శ్రీశైలం కి వెళ్ళు దారి కిలోమీటర్ల బోర్డు ఉండేది యిప్పుడు లేదు కిలోమీటర్ల బోర్డు తక్షణమే శివరాత్రి లోపల ఏర్పాటు చేయాలి డిఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే భూ రీసర్వే లను నిర్వహించాలని చెప్పేసి కూడా కొన్ని వినతి పత్రాలు డిఆర్ఓ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కశెట్టి చంద్రశేఖర్జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కన్వీనర్ జనతా వారధి జిల్లా ఉపాధ్యక్షులు జనతా వారధి కో కన్వీనర్ పసపుల రవీంద్రనాథ్ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరెడ్డి ఆళ్లగడ్డ రూరల్ అధ్యక్షులు నరేష్ కుమార్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైనారిటీ షేక్ చాందిని మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ జిల్లా కార్యదర్శి కూరాకు భరత్ కుమార్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఓ ఎన్ కొత్తూరు గ్రామంలో వృద్ధురాలి అనుమానాస్పద మృతి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఫిబ్రవరి 9:** కుప్పం నియోజకవర్గ గుడిపల్లి మండలం ఓ ఎన్ కొత్తూరు గ్రామ పరిధిలోని ఇటుకల బట్టిలో వృద్ధురాలి మృతదేహాన్ని కొందరు గుర్తించారు. ఇటుకుల కోసం బట్టి దగ్గరకు వెళ్లిన వారు మృతదేహాన్ని గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించినట్లు తెలిపారు. అయితే మృతురాలు అదే గ్రామానికి చెందిన చిన్నక్కగా గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి గొంతుతో పాటు చెవి భాగాలు కోసి ఉండడాన్ని గుర్తించినట్టు గ్రామస్తులు తెలిపారు. దీంతో కమ్మలు దొంగలించడానికి చిన్నక్కను హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ప్రాథమిక విచారణ చేపట్టి, కేసు నమోదు చేసి, శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే మృతురాలి మరణానికి గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## బనగానపల్లె లో మూతపడుతున్న రోడ్ మెటల్ క్రషర్స్

### నష్టాలతో ఇతర వ్యాపారాల్లోకి మైనింగ్ యజమానులు

### ఉపాధి కోల్పోయిన కార్మికులు



**బనగానపల్లె ఫిబ్రవరి 9నందిపత్రిక** బనగానపల్లె లోని భానుముక్కల గ్రామ పరిధిలో ఉన్న రోడ్ మెటల్ క్వారీలు వారు క్రసింగ్ చేసిన కంకరను కొనేవారులేక మూత పడుతున్నాయి. ఒకప్పుడు క్రషర్ మిషన్ల కోసం కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టిన యజమానులు నష్టాలతో వాటి నుండి బయట పడేందుకు ఇతర వ్యాపారాల్లోకి మళ్లుతున్నారు. దోనపాటి యాగంటి రెడ్డి సి హెచ్ నాగిరెడ్డి, బాల తిమ్మారెడ్డిలు రియల్ ఎస్టేట్ రంగాలు, వస్త్ర వ్యాపారాల్లోకి మల్లారు.

**రోడ్ మెటల్ వ్యాపారాల్లో అధికార పార్టీ నాయకులదే హవా** ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు రోడ్ పనులు, భవన నిర్మాణాల పనులు చేసేందుకు నేరుగా ఈ మెటల్ వ్యాపారాల్లోకి దిగుతున్నారు. మైనింగ్ లీజ్ తీసుకొని క్రషర్స్ పెట్టి కంకరను తయారు చేస్తూ ప్రభుత్వ పనుల నిర్మాణాల్లో వాడుతున్నారు. దింతో మొదటి నుండి కంకర మిషన్లు పెట్టి వాటితో జీవితాన్ని కొనసాగించాలనుకున్న వారు మిషన్లను నడపలేక ఒక వేల ఆడించినా కొనేవారు లేక దిక్కు తోచని స్థితిలో పడ్డారు. ఈ పరిస్థితుల్లో చేసేది లేక క్వారీ యజమానులు రోడ్ మెటల్ పనులు ప్రక్కకు పెట్టి ఇతర వ్యాపారాల్లోకి వెళ్లిపోతున్నారు. దింతో క్వారీల్లో పనిచేసే వందలాది మంది కార్మికులు పనులు లేక ఉపాధికోల్పోయారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 9 (నంది పత్రిక)** మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో డోలు సంజన్న మరణించిన విషయము తెలుసుకున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యువసేన మృతుని కుటుంబానికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యువసేన ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఎల్లారెడ్డి స్వయంగా వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నూనెపల్లె నాగిరెడ్డి, నూనెపల్లె రమణారెడ్డి, తెలుగు సాంబ, అంజి,రాజేష్, శీను, బాలు, తెలుగు, శీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించండి –మాత్ర మరణాలు నివారించండి



### డాక్టర్ జి రాజేష్ కుమార్

**బద్వేల్, ఫిబ్రవరి 9 (నంది పత్రిక):** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరగడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి రాజేష్ కుమార్, డాక్టర్ జె వినయ్ కుమార్ మరియు సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ బద్వేల్ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత వారు పాలుగ్గొని వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత లేకుండా, మంచి బలవద్దకు ఆహారం తీసుకొని సురక్షక కాన్పు కావాలని అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు మరియు వైద్యాధికారులు దగ్గర గర్భవతి సమయంలో సలహాలు సూచనలు తీసుకుని ఆసుపత్రుల నందు జరుగు రక్త పరీక్షలు, హైపర్ టెన్షన్ డయాబెటిస్ మొదలగు పరీక్షలు అన్నీ కూడా ఉచితముగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అందించబడునని అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు జరిగినట్లయితే ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు ఉచిత రవాణా కొరకు 108, మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా 5000 రూపాయలు, ప్రభుత్వాసుపత్రుల్లో కానుకైతే పట్టణము 600 అదే గ్రామీణ ప్రాంతంలో అయితే 1000 రూపాయలు మరియు ప్రైవేట్ హాస్పిటల్లో మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పు అయిన వారికి ఆరోగ్యఆసరా కింద ఐదులూరు వేల రూపాయలు అందించబడినని పేర్కొన్నది. ఈ కార్యక్రమంలో సెంట్ జాన్సన్ మెడికల్ కాలేజీ బెంగళూరు వారుఆధ్వర్యంలో దాదాపు 36మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత రక్త పరీక్షలు పైన సీక్సెల్ అని మియా హిమోపిలియాకు సంబంధించినటువంటి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం సంబంధించినది మొదలగు పరీక్షలు చేయడమైనది , అదే విధంగా సంక్రమణ, అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నటువంటి వారిని గుర్తించి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిపి ఏదైనా అంగవైకల్యం ఉన్నటువంటి వారిని గుర్తించి పై అధికారులకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంత ఉందని సిబ్బందికి ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ బాలికలకు సరైన వయసులో వివాహము చేయాలని బాల్య వివాహాలు చట్టరిచ నేరమని అదే విధంగా లింగ నిర్ధారణ జరగకుండా లింగ వివక్షత లేకుండా గర్భస్థ ముందు గర్భస్రావాలు జరక్కుండా ఆడైనా మగైనా ఇద్దరు సమానులని లింగ నిర్ధారణ పైన గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం



అయినది,ప్రతి గర్భిణీ స్త్రీ నెలలో 9వ తారీకు జరుగు ప్రధానమంత్రి మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్లు ఇచ్చినటువంటి సలహాలు సూచన పాటించి మంచి పోషకాహారం తీసుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్లు ఇచ్చినటువంటి పోషకాహారం కూడా ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా ఏఎన్ఎం వారు ఇచ్చు రక్తహీనత మాత్రలు గర్భవతి సమయం లో 180, 360 క్యాల్షియం మాత్రలు తీసుకోవాలని లింగ నిర్ధారణ చట్టంపై గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించి ఆడైనా మగైనా ఇద్దరు సమానమని బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పైన 108,104 102 వాహనాల పైన గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది, కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ జె వినయ్ కుమార్ డాక్టర్ శివ లలిత సెంట్ జాన్సన్ మెడికల్ కాలేజ్ బెంగళూరు వారి సిబ్బంది. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మరియు విలేజి హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్న మైనది.

## దళిత బిడ్డ ఎమ్మెల్యే డా. దాసరి సుధా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 9 (నంది పత్రిక):** పోరుమామిళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత నాయకులు ఘనంగా దళిత బిడ్డ, బద్వేల్ నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ దాసరి సుధా దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతున్నారని ప్రశంసించారు.ఆమె ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దేవుడు ఆయుష్షును ప్రసాదించాలని ప్రార్థించారు. దళితుల గర్వకారణంగా నిలిచిన దాసరి సుధా రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, కదుగు బాబు, మాల మహానాడు బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల చెన్నరాయుడు, మండల కన్వీనర్ మూర విజయ్ కుమార్, మాల మహానాడు బద్వేల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కారు ప్రవీణ్తో పాటు పలువురు దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద సందడి వాతావరణం నెలకొని, నాయకుల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.

# ప్యాపిలి వద్ద రోడ్డు ప్రమాదం ఐదేళ్ల బాలుడు మృతి



**నంది పత్రిక–ప్యాపిలి** మండల పరిధిలోని వెంగళంపల్లి గ్రామ చెరువు సమీపంలో చీఎ–44 జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ ఐదేళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి ద (01:10 గంటల సమయంలో) వెంగళంపల్లి చెరువు సమీపంలో ఓ ఎయిచర్ లారీ (ఊా 39 ఔజ 9409) డ్రైవర్ అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో ఒక్కసారిగా కుడివైపునకు మలుపు తిప్పాడు. ఇదే క్రమంలో వెనుక వస్తున్న కారు (ఊా 39 ఖ 7854) అదుపు చేయలేక లారీని బలంగా ఢీకొట్టింది.

**తీవ్ర విషాదం:** ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సుబ్రవేటి శశాంక్ (5) అనే బాలుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడు.

**కేసు నమోదు:** సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.ప్యాపిలి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: ఐదేళ్ల బాలుడు మృతి లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం.. నలుగురికి తీవ్ర గాయాలు

**ప్యాపిలి (వెంగళంపల్లి):** మండల పరిధిలోని వెంగళంపల్లి గ్రామ చెరువు సమీపంలో చీఎ–44 జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ ఐదేళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

**ఘటన వివరాలు:** పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి 01:10 గంటల సమయంలో) వెంగళంపల్లి చెరువు సమీపంలో ఓ ఎయిచర్ లారీ (ఊా 39 ఔజ 9409) డ్రైవర్ అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించాడు.



వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో ఒక్కసారిగా కుడివైపునకు మలుపు తిప్పాడు. ఇదే క్రమంలో వెనుక వస్తున్న కారు (ఊా 39 ఖ 7854) అదుపు చేయలేక లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సుబ్రవేటి శశాంక్ (5) అనే బాలుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థుల కన్నీటి విజ్ఞప్తికి కదిలిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గజ్జలవారిపల్లిలో రోడ్డు నిర్మాణానికి తక్షణ ఆదేశాలు!



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 9 (నంది పత్రిక):** బురదమయమైన రోడ్డులో నడవలేక, స్కూల్కు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు చేసిన విజ్ఞప్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను చలింపజేసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోను చూసిన వెంటనే స్పందించిన ఆయన, నెల్లూరు జిల్లా గజ్జలవారిపల్లి గ్రామంలో 1.6 కిలోమీటర్ల రోడ్డును రూ.86 లక్షల వ్యయంతో వెంటనే నిర్మించాలని అధికారులను ఆదేశించారు.ఈ నిర్ణయంతో గ్రామ విద్యార్థులు, రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ఈ సందర్భంగా పోరుమామిళ్ల జనసేన మండల నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ "ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తున్న నాయకత్వానికి పవన్ కళ్యాణ్ నిదర్శనం. ప్రజల బాధను తన బాధగా భావిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. మండల, జిల్లా స్థాయి ఉన్నటువంటి జనసేన నాయకులు కూడా ఇదే మార్గంలో ప్రజలకు అండగా నిలవాలి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మన వంతు సహాయం మనం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉంది" అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయం పేద విద్యార్థులకు ఆశా దీపంగా మారిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలి

### - సిపిఐ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏపీ మహిళా సమైక్య ఏపీ రైతు సంఘం






**కొత్తపల్లి – నంది పత్రిక :** ఉపాధి కూలీలకు నష్టం కలిగించే రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించాలని సిపిఐ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమైక్య ఏపీ రైతు సంఘంలు డిమాండ్ చేసారు మండల కేంద్రంలోని ఏపీవో కార్యాలయంలో దర్న నిర్వహించి ఏపీఓ విమలమ్మ కు సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకట శివుడు వినతిపత్రం అందించారు.అనంతరం మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చినటువంటి విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు అలాగే ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు ఆపాలి ఉపాధి హామీ వ్యవసాయంతో పాటు ఇతర రంగాలకు అనుసంధానం చేయకూడదు కుటుంబ జాబు కార్డునిమిత్తం లేకుండా ప్రతి కూలికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలి పని అడిగిన వారికి సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలి ప్రతి కూలికి రోజుకు 700 రూపాయలు ఇవ్వాలి సమ్మర్అలవెన్స్ పునరుద్ధన చేయాలి ప్రతి గ్రూపుకు పని కల్పించాలి పని కల్పించకపోతే ఉపాధి మృతిగా సంవత్సరంలో ప్రతికూలికి 12,000 అందించాలి ఉపాధి హామీలో యంత్రాలను కాంట్రాక్టర్లను నిషేధించాలి నూరు రోజులు పని పూర్తి చేసుకున్న ఉపాధి కూలికి పనిముట్లు ఇవ్వాలి పని ప్రదేశాలలో మెడికల్ కిట్లు అందజేయాలి ఎండాకాలంలో మజ్జిగ సరఫరా చేయాలి పోస్ట్ ఆఫీస్ ద్వారా వారంలో బిల్లులు చెల్లించాలి పెండింగ్లో ఉన్న పాత బకాయిలు తక్షణమే చెల్లించాలి మెట్ల వ్యవస్థ తీసుకొచ్చి వారికి గుర్తింపు కార్డులు అందజేసి రోజుకు ఐదు రూపాయలు పారితోషికం ఇవ్వాలి చేసిన పనికి పేస్లిప్పులు ఇవ్వాలి ప్రదేశంలో ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి ఉపాధి హామీలో పనిచేసే క్షేత్ర సాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు ఆపాలి ఉపాధి కూలీ వడదెబ్బ పాలైతే మెరుగైన ఆరోగ్య సేవలో అందించి కోరుకునే వరకు ఉపాధి వేతనాలు అందించాలి మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి ఈ కార్యక్రమంల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తలారి భీమ లింగం ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి తత్తరి మోక్షేశ్వరుడు మహిళా సమైక్య నాగరత్నమ్మ మరియు యూనియన్ సభ్యులు బాలకృష్ణ లింగమయ్య అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కాశినాయన ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలంటూ బాధితుల ధర్నా




**కాశినాయన ఫిబ్రవరి 9 (నంది పత్రిక):** కాశినాయన మండల తహశీల్దారు తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో బాధితులు కాశినాయన ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు ఎలాంటి సంబంధం లేని భూములపై భూ ఆక్రమణ చేశారంటూ తహశీల్దారు తప్పుడు కేసులు నమోదు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తాము ప్రభుత్వ భూములను ఆక్రమించలేదని, తమ ప్రమేయం లేకుండానే కేసులు నమోదు చేసి తమ రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు.తహశీల్దారు కావాలనే వ్యక్తిగత కక్షతో ఈ కేసులు పెట్టారని ఆరోపించారు. తాము ప్రజాసేవలో ఉన్న వ్యక్తులమని, ఇలాంటి తప్పుడు కేసులతో ప్రజల్లో తమపై చెడ్డ పేరు తీసుకురావడానికి కుట్ర పన్నారని తెలిపారు. ఈ చర్య వల్ల తమ కుటుంబ సభ్యులు, అనుచరులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇలాంటి అధికారుల వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజాప్రతినిధులపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. సంబంధిత భూములకు తమకు ఎలాంటి హక్కులు గానీ, సంబంధం గానీ లేవని, అయినప్పటికీ అక్రమంగా తమ పేర్లను కేసుల్లో చేర్చారని విమర్శించారు.తహశీల్దారు వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, తహశీల్దారును విధుల నుంచి సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తమపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నాలో పాల్గొన్న వారు నినాదాలు చేస్తూ, "తప్పుడు కేసులు రద్దు చేయాలి", "కాశినాయన తహశీల్దారును సస్పెండ్ చేయాలి", "ప్రజలకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు అక్కడికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

## సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏస్కూరు ? పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

## రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృతం..

### తహసీల్దార్ బనగానపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ కు నూతన కమిటీ ఎన్నిక





**బనగానపల్లె ఫిబ్రవరి 9నందిపత్రిక** బనగానపల్లె ప్రాంతంలో రెడ్ క్రాస్ సేవలు విస్తృత పరుస్తామని మండల తహసీల్దార్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి తెలిపారు.నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల సహకారంతో జిల్లాలోని అన్ని మండలాల్లో సబ్ బ్రాంచ్ కమిటీలను ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో భాగంగా సోమవారం బనగానపల్లె మండల రెడ్ క్రాస్ సభ్యులందరితో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నిక చేసి మండల తాసిల్దార్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బనగానపల్లె మండల సబ్ బ్రాంచ్ కమిటీతో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రెసిడెంట్ గా ఎమ్మార్వో బి.నారాయణ రెడ్డి, చైర్మన్ .సైపుల్లా, వైస్ చైర్మన్ బి.హనుమంతు, సెక్రటరీ అమీర్ బాష, ట్రెజరర్ బి.పరమేశ్వరుడు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా ఎన్.సత్యనారాయణ, జి.నాగమణి, ఎస్ దాదా ఖాజా పీర్, మేనేజింగ్ కమిటీ మెంబర్లుగా బలరాముడు, .నాగప్ప, బి.సాదక్ బాష ని ఎన్నుకోవడం జరిగినది.మండల రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మార్వో నారాయణ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ సహకారంతో మండలంలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రచారంతో కార్యకర్తల్లో జోష్

బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోయింది. చివరి రోజు కెటిఆర్, హరీష్ రావులు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు సంధించారు. ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. ఇప్పటికే వార్డులు, డివిజన్ల అభ్యర్థులు సహా బీఆర్ఎస్ ముఖ్య నేతల నుంచి గల్లీ నాయకుల వరకు ప్రచార క్యాంపెయిన్లో మునిగిపోయారు.గత పదేండ్లలో బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో సుడిగాలి పర్యటనలు చేపట్టారు. నిత్యం ఐదు లేదా ఆరు మున్సిపాలిటీలను చుట్టేసారు. ఓటర్లతో మమేకమై గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ ఇప్పటికే రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ఉమ్మడి నిజమాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో పర్యటించారు. ఆదివారం తాండూరు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ చేసిన మోసాలను బహిరంగసభా వేదికలపై ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరిట వంచించిన తీరును వివరిస్తూ ముందుకెళ్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ చీకటి ఒప్పందాలను ఎండగడుతున్నారు.

# అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం..

2026–28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు



**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**స్వచ్ఛతలో నగరాన్ని టాప్‌లో ఉంచుదాం**
**గుత్తేదారుల బిల్లుల నమోదు వేగవంతం**
**డ్రైనేజీ కాలువల్లో పైప్‌లైన్ల తొలగింపు**

**కర్నూలు నంది పత్రిక....** నగరపాలక సంస్థ పరిపాలనలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, అకౌంట్స్ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న గుత్తేదారుల బిల్లుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన ప్రత్యేకంగా తాత్కాలిక సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైప్‌లైన్లను వెంటనే గుర్తించి తొలగించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాల్సిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే గోడచిత్రాలు, సుందరీకరణ పనులు, భవన నిర్మాణ వ్యర్థాల సమర్థ నిర్వహణ, పాఠశాలల్లో తడిపొడి చెత్త స్వీయ నిర్వహణపై విద్యార్థులకు చైతన్యం కల్పించడం, పారిశుద్ధ్య



కార్మికుల సంక్షేమానికి లోన్ మేళాలను నిర్వహించడం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛతలో నగరాన్ని అగ్రస్థానంలో నిలపడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు కృష్ణలత, నరేష్, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండించిన ఎస్‌డీపీఐ

**బండి ఆత్మకూరులో నిరసన కార్యక్రమం నిర్వహణ**




**వెలుగోడు, ఫిబ్రవరి 09 (నంది పత్రిక):** బండి ఆత్మకూరు మండలంలో జర్నలిస్టుపై జరిగిన దాడిని ఎస్‌డీపీఐ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎస్డీపీఐ శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జ్ ఆరిఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, ఏపీ టుడే మీడియా రిపోర్టర్ ఆంజనేయులు పై శనివారం దాడి మీడియా స్వేచ్ఛపై దాడిగా వర్ణించారు.సంత జూటూరు గ్రామంలోని పరమటూరు రైతు సేవా సహకార సంఘంలో రైతులకు యూరియా సక్రమంగా అందలేదని రైతులు సమాచారం ఇవ్వడంతో, శుక్రవారం ఏపీ టుడే ఛానల్‌లో వార్త ప్రసారం చేసిన ఫిర్యాదులో ఘటనపై జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు చెందిన అధికారులు విచారణకు వస్తున్నారని బ్యాంకు డైరెక్టర్ ఇస్మాయిల్ ఫోన్ ద్వారా తెలియజేసి, ఆంజనేయులు బ్యాంకుకు రావాలని చెప్పినట్లు తెలిపారు.ఫిబ్రవరి 7న మధ్యాహ్నం బ్యాంకుకు వెళ్లిన ఆంజనేయులును చూసిన టీడీపీ మండల కన్వీనర్ ముమ్మడి నాగకృష్ణారెడ్డి దుర్భాషలాడి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడి కన్నుపైన గుద్దినట్లు తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా సమస్యలను ప్రశ్నించినందుకే జర్నలిస్టులపై దాడులు చేయడం అత్యంత దుర్మార్గమని ఎస్‌డీపీఐ నేతలు అన్నారు. మీడియాపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి అంటూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బాధితుడు ఆంజనేయులుపై నమోదు చేసిన కౌంటర్ కేసును వెంటనే ఎత్తివేయాలని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో శ్రీశైలం అసెంబ్లీ కార్యదర్శి తౌసిఫ్ , కమిటీ సభ్యులు ఇమ్రాన్, ఫజలుల్లా, ఇంతియాజ్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్.పి4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి...!



**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**అన్ని ప్రమాణికాల్లో జిల్లా 100%**
**పురోగతిని సాధించాలి**

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 నంది పత్రిక :** దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న పీ4 కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయడంతో పాటు అన్ని శాఖలు అన్ని పేరామీటర్లలో.. వందశాతం పురోగతిని సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర రాజధాని అమరావతి నుండి.. జీఎస్డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల్లో భాగంగా పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల సమీక్షతో పాటు 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన కార్యాచరణపై సంబంధిత కార్యదర్శులు, మంత్రులతో కలిసి.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. సాయంత్రం ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు జిల్లాలో పేదరిక నిర్మూలనకు చేపడుతున్న పీ4 లక్ష్యాన్ని 2029 నాటికి సాకారం చేసేలా జిల్లాలో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆశయం మేరకు... జిల్లాలో పీ4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు డిఆర్డీఏ, మెప్మా, వయోజన విద్య మొదలైన శాఖలు సమన్వయంతో సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సంపూర్ణ అక్షరాశ్యత శాతాన్ని సాధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై జిల్లా ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి.. గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాలకు ఆదాయ వనరులను కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, ఫైళ్ల భద్రత కోసం.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ నెల 15వ తేదీ నుండి ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాలయాల వరకు.. అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్ ను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతి శాఖ వారి పరిధిలోని డివిజన్, మండల, గ్రామ స్థాయిలో అన్ని కార్యకలాపాలకు సంబంధించిన డేటాను స్కాన్డ్ డాక్యుమెంట్ రూపంలో భద్రపరచాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని అంశాల్లో కూడా.. జాతీయ స్థాయిలో జిల్లా మంచి స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా అన్ని పేరామీటర్లలో 100% పురోగతిని సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హాజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, డిఆర్డీఏ, మెప్మా,, డ్వామా పిడీలు రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్, అదిశేషారెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్ర నాయక్, ఎల్డిఎం జనార్దనం వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తవిసికొండ గ్రామాన్ని సందర్శించిన మాజీ మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి.





**బేతంచెర్ల ఫిబ్రవరి 9 ( నందిపత్రిక )** బేతంచెర్ల మండల పరిధిలోని తవిసికొండ గ్రామాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు అర్జున్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి, పూలమాలతో సత్కరించారు. గ్రామంలోని నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గత వైసిపి పాలన, ప్రస్తుత టిడిపి పాలన, సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధిపై గ్రామస్తులతో అర్జున్ రెడ్డి చర్చించారు. అనంతరం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త మానికింది మహేష్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయంపై, చనిపోయిన మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడవద్దని అండగా ఉంటామన్నారు. పక్షవాతంతో బాధపడుతున్న తవిసికొండ గ్రామపు మాజీ సర్పంచ్ మద్దిలేటిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి ,వార్డు కౌన్సిలర్ చింత నాగిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ సిహెచ్.లక్ష్మిరెడ్డి ,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రుద్రవరం నారాయణ, పట్టణ, మండల కన్వీనర్లు పిట్టల జాకీర్ ,తిరుమలేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు తిరుమలేశు, చిన్నఎద్దులన్న,పాపసాని తిరుమలేశ్వర్ రెడ్డి,కటారికొండమద్దిలేటి,నాగేశ్వరరావు, కురువ వెంకటేశ్వర్లు,సూర మద్దిలేటి రెడ్డి , చాకలి వెంకటేశ్వర్లు,శేషి రెడ్డి,వెంకట్రాముడు ,నాగేశ్వర్రెడ్డి, ఎల్లా కృష్ణయ్య, కృష్ణమూర్తి, ఎం మదిలేటి, మానికింది మనోజ్, గొల్ల చరణ్,కె. శివ రాముడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీటి కోసం గ్రామ పంచాయతీ ముందు ప్రజల నిరసన




**వెలుగోడు, ఫిబ్రవరి 09 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని కాలేజీ బైపాస్ రోడ్డు లోని చెంచు కాలనీ ప్రాంతంలో గత 20 రోజులుగా కుళాయిలకు సక్రమంగా త్రాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు స్థానికులు నిరసనకు దిగారు.ప్రజలు మాట్లాడుతూ, రోజూ త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జైపాల్ మాట్లాడుతూ, జల్ జీవన్ మిషన్ పథకం కొత్త పైపు లైన్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో పాత పైపు లైన్ ద్వారా నీరు సక్రమంగా అందుతుండగా, కొత్త వ్యవస్థ పూర్తిగా కాకముందే ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు ఇవ్వడం వల్ల నీటి సరఫరా తగ్గిపోయింది.నీటి కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా ట్యాంకర్ ఏర్పాటు చేసి నీటి సరఫరా హామీ ఇచ్చారు. సర్పంచ్ హామీతో ప్రజలు నిరసన విరమించి శాంతియుతంగా వెళ్లిపోయారు.

## మఠాధిపతిగా వెంకటాద్రి స్వామి పట్టాభిషేకం మహోత్సవం.



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 9 నంది పత్రిక** బ్రహ్మంగారిమఠం జగద్గురు శ్రీమద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం 12వ పీఠాధిపతిగా పట్టాభిషేక మహోత్సవం ఉంటుందని కే రామాచారి విశ్వకర్మ తెలిపారు సోమవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ నందు కె,రామాచారి విశ్వకర్మ ఆయన స్వగృహం నందు మీడియాతో మాట్లాడుతూ కందిమల్లాయపల్లి బ్రహ్మంగారిమఠం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఎనిమిదవ తరం 12వ మఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటాద్రి స్వామి వారు ఈనెల 26వ తారీకు ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రోజున మధ్యాహ్నం 12:10 గంటలకు పట్టాభిషేక మహోత్సవము జరుపుటకు మఠం ఆస్థాన సిద్ధాంతులు నిర్ణయించారన్నారు.ఈ కార్యక్రమంలో భగవత్ భక్తులు, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి మరియు శ్రీ పరమేశ్వరి స్వరూపిణి జగన్మాత ఈశ్వరి మహాదేవి అమ్మవారి భక్తులు సంఘ నాయకులు స్వామి వారి పట్టాభిషేక కార్యక్రమాన్ని తిలకించాలని రామాచారి విశ్వకర్మ కోరారు.

## ఏలూరులో కోకో సిటీ ఏర్పాటు సీఎం చంద్రబాబు నాయుడు




**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 9 నంది పత్రిక:** రాష్ట్ర సచివాలయం నుండి మంగళవారం జి ఎస్ డి పి వృద్ధిరేటు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, ఆదాయార్జన శాఖలు, 10 సూత్రాలు అమలు యాక్షన్ ప్లాన్, విద్యా, వైద్యం, ఏపీకి పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతి, రియల్ టైమ్ గవర్నెన్సులో భాగంగా అవేర్, డేటా లేక్ సహా పాలనలో ఏఐ టూల్స్ ఇతర సాంకేతికత వినియోగం, నీటి సంరక్షణ చర్యలు, తదితర అంశాలపై రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతీ ఐదేళ్లకూ జీఎస్డీపీ, తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. పీ 4 అనేది రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రత్యేక కార్యక్రమమని, బంగారు మిత్రల ద్వారా ఆయా పేద కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏలూరు దగ్గర కోకో సిటీ ఏర్పాటు గురించి కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఏలూరు జిల్లా కలెక్టరేటు నుండి వర్చువల్ గా ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, జిల్లా వివిధ శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భార్య ఊరికి రాలేదని మనస్తాపంతో

**యువకుడు ఆత్మహత్య**

**వెలుగోడు ఫిబ్రవరి 09 నంది పత్రిక:** భార్య పిలిస్తే ఊరికి రాలేదని తాగిన మత్తులో ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగోడు లో జరిగింది. పోలీసులు కథనం మేరకు వెలుగోడు పట్టణం లోని నీరుకట్టు వీధిలో కందుకూరి శివయ్య కుమారుడు కందుకూరి సుమంత్ (25) పాలిష్ కటింగ్ పని చేసుకుని జీవనం సాగించేవాడు. 9నెలల క్రితం కోడుమూరు మండలం ఎర్రపాలెం కు చెందిన అమ్మాయితో వివాహం జరిగింది. తన బంధువు శివమాల వేసాడు. ఇరుముడి కట్టుకొని పోతున్నందున, భార్య ను ఊరుకి రమ్మని పిలిచాడు. రాలేదని మనస్థాపం చెంది తాగిన మత్తులో ఉరివేసుకుని మరణించినట్లు ఎ ఎస్ ఐ హుస్సేన్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఓటు కోసం నేతల పాట్లు

మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజీగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు.

## పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వృద్ధులకు పండ్లు బ్రెడ్ పంపిణీ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 9 నంది పత్రిక** పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రశాంతి నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్ పి ఆర్ టి రాష్ట్ర నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవి రమణయ్య జిల్లా అసోసియే ప్రెసిడెంట్ భాషా శ్రీనివాస్ రెడ్డి రమేష్ లక్ష్మణరావు శివారెడ్డి మునీర్ భాష సుబ్రహ్మణ్యం నరసింహ, బాబు,చెన్నయ్యశ్రీనివాసులు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవి రమణయ్య మాట్లాడుతూ విద్యార్థి సంఘం సాధించిన విజయాలు తెలిపారు. అలాగే మహిళా ఉపాధ్యాయులకు 180 రోజులు చైల్డ్ కేర్ సెలవులను సర్వీసులో అవసరమైనప్పుడు వాడుకోవచ్చు అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేశారన్నారు. అప్రెంటిస్ కాలంలో 2 నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధించారు పి ఆర్ టి యు ఆధ్వర్యంలో మరెన్నో విజయాలు సాధించారని వారు తెలిపారు.



# ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజాను పూర్తిగా నియంత్రణలోకి తీసుకొస్తున్నాం

**- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి,చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9: నంది పత్రిక రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. చీ×నూూాణ, భోపాల్ ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా భారత ప్రభుత్వ పశుసంవర్ధక & డెయిరీయింగ్ శాఖ (ణూాణ) ద్వారా ఫిబ్రవరి 8న వ్యాధి నిర్ధారణ జరిగినట్లు ఆయన వెల్లడించారు. నిర్ధారణ వెలువడిన వెంటనే ప్రభావిత ప్రాంతాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ (=ూం) ను మోహరించి, నిర్ణీత ప్రామాణిక కార్యాచరణ విధానాల (ూూాం) ప్రకారం కట్టుదిట్టమైన కల్లింగ్ (తొలగింపు) చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో పశుసంవర్ధక, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో సమర్థవంతంగా కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రభావిత ప్రాంతాల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో కూడా పర్యవేక్షణను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. చిత్తూరు జిల్లా కర్వేటినగరం మండలంలో పక్షుల అకస్మాత్తు మరణాల సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో పశువైద్య బృందాలు పరిశీలనలు నిర్వహించి, నమూనాలను పరీక్షల కోసం చీ×నూూాణ, భోపాల్‌కు పంపినట్లు చెప్పారు. సంబంధిత రైతులకు అవసరమైన బయోసెక్యూరిటీ, ముందస్తు జాగ్రత్త చర్యలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఆదివారం రెండు పొలాలలో కల్లింగ్ ప్రక్రియ పూర్తయిందని మంత్రి తెలిపారు. ఈ రెండు ప్రాంతాల్లో భారత ప్రభుత్వం ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగినట్లు వెల్లడించారు. సోడమ్ మండలం నుంచి ఒకటి, కర్వేటినగరం మండలం నుంచి మరో ఒకటి చొప్పున మొత్తం రెండు అదనపు నమూనాలను పరీక్షల కోసం చీ×నూూాణ, భోపాల్ ప్రయోగశాలకు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయా నమూనాల పరీక్షా ఫలితాల కోసం అధికారులు వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు ఆదివారం కర్వేటినగరం ప్రాంతంలోని పొలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, సిబ్బందికి మరియు రైతులకు వ్యాధి నియంత్రణకు సంబంధించి పాటించాల్సిన ప్రోటోకాల్‌లు, బయోసెక్యూరిటీ చర్యలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేశారని మంత్రి తెలిపారు.

ప్రజలు ఎలాంటి భయం లేదా అపోహలకు లోనవ్వాల్సిన అవసరం లేదని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా అనేది పక్షులకు మాత్రమే



సంబంధించిన వ్యాధి అని, సరైన విధంగా వండిన కోడి మాంసం మరియు గుడ్ల వినియోగం పూర్తిగా సురక్షితమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అవసరమైన అన్ని నివారణ, నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేస్తోందని తెలిపారు. కోడి పెంపకదారులు బయోసెక్యూరిటీ చర్యలను కఠినంగా పాటించాలని, పక్షుల్లో ఏవైనా అసాధారణ మరణాలు గమనించిన వెంటనే సమీప పశువైద్య అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని మంత్రి సూచించారు. వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించేందుకు కోడి పెంపకదారులు, సాధారణ ప్రజలు పశుసంవర్ధక శాఖకు పూర్తి సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో ప్రజలకు వివిధ ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**




భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 నంది పత్రిక ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9 నుండి 13 వ తేదీ వరకు నిర్వహించుచున్న అవగాహన కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నందు 2026 ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు అవగాహన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజలు తమ ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించుకునేలా అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. పొదుపు అలవాట్లు, బ్యాంకింగ్ సేవల వినియోగం, డిజిటల్ లావాదేవీలు, రుణాల నిర్వహణ, బీమా పెట్టుబడులుపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడం అవసరమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు మహిళలు యువత స్వయం సహాయక సంఘాల సభ్యులు రైతులు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవడం ద్వారా ఆర్థిక స్వాలంబనను సాధించగలరని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా బ్యాంకులు ఆర్థిక సంస్థలు ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన సదస్సులు శిక్షణా కార్యక్రమాలు ర్యాలీలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మోసాలకు గురికాకుండా ఉండేందుకు సైబర్ భద్రత ఆన్లైన్ లావాదేవీల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా ప్రజలకు వివరించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబం తమ ఆదాయం ఖర్చుపై ప్రణాళిక రూపొందించుకుని భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆర్థిక అక్షరాస్యతోనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ వారోత్సవాలను ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు కష్టించి పని చెయ్యాలి




**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 నంది పత్రిక రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్ సమావేశ మందిరం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం మంత్రులు, కార్యదర్శులతో సమావేశమై సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు ఆయా జిల్లాల నుండి వర్చువల్గా పాల్గొన్నారు. భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగం అనంతరం, వివిధ శాఖల కార్యదర్శులు, ఆ శాఖల మంత్రులతో కలిసి ఆయా శాఖలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పలు అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయా శాఖల కార్యదర్శులకు, జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను నెలవారీగా సమీక్షించుకుని, క్షేత్రస్థాయిలో పనుల్ని బేరీజు వేసుకోవాలన్నారు. ప్రతీ నెలా రెండు సార్లు కేబినెట్ సమావేశాలు నిర్వహించి, ఎస్ఐపీబీ ద్వారా ప్రాజెక్టులకు ఆమోదం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇంచార్జ్ మంత్రులు కూడా అదే వేగంతో క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. గత 19 నెలల నుండి వ్యవస్థలను తిరిగి గాడిన పెట్టగలిగాం అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని, తల్లికి వందనం ద్వారా రూ.10 వేల కోట్ల తల్లుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. స్త్రీశక్తి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ద్వారా మొబిలిటి పెరిగిందని , 4.29 కోట్ల ప్రయాణాలు ఇప్పటి వరకూ జరిగాయన్నారు. అన్నదాత సుఖీ భవ ద్వారా రూ. 6,310 కోట్ల ఆర్థిక సహకారం అందించాం అన్నారు. రాయలసీమలో హార్టి కల్చర్ హబ్, కోస్తాలో ఆక్వా కల్చర్ పెంచేలా చర్యలు చేపట్టాం అన్నారు. దీపం.2.0 ద్వారా 2 కోట్ల సిలెండర్లు ఇప్పటి వరకూ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా రూ.58 వేల కోట్ల మేర ఆర్థిక చేయూత అందించాం అన్నారు. సంక్షేమ పథకాలు అవసరమా...? అనే చర్చ సరి కాదని , పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు అవసరమే అని వెల్లడించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 11,328 కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.10 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. క్షేత్రస్థాయిలో ఉదాసీనత లేకుండా పని చేయాలని, దీనిని అధిగమించేలా కార్యచరణ ఉండాలని ఆదేశించారు. ఈ గ్యాప్స్ ను సవరించుకుని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్న కార్యక్రమాల్ని పర్యవేక్షించాలని తెలిపారు.

శాంతి భద్రతలపై డీజీపీ, జిల్లా ఎస్పీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షిస్తూ... రోడ్ ప్రమాదాలు గణనీయంగా తగ్గాలన్నారు. రోడ్ ప్రమాదాలు తగ్గేందుకు హోం, ఆర్ అండ్ బి శాఖలు కార్యాచరణ చేపట్టాలి. తీవ్ర నేరాల కట్టడి విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగైన పనితీరు కనబర్చాలన్నారు. ఇకపై శాంతిభద్రతల విషయంపై ప్రతి నెల సమీక్ష ఉంటుందన్నారు. పోలీసింగ్ లో టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ గంజాయి సాగుకు వీల్లేదని హెచ్చరించారు. డీ-అడిక్షన్ సెంటర్లతో పాటు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ద్వారా మద్యం, డ్రగ్స్ కు బానిసలైన వారిని మార్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసింగ్ లో సక్స్ స్టోరీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత హనానికి పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం అని హెచ్చరించారు. 16 ఏళ్లలోపు వారు సామాజిక మాధ్యమాలను వినియోగాన్ని నియంత్రించేలా ఓ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ వివాదాల వల్లే ఎక్కువ ఆత్మహత్యలు జరుగుతున్నాయని , బాధితులకు కౌన్సిలింగ్ ఇప్పించే వ్యవస్థను తీర్చిదిద్దాలని ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్డబ్ల్యూఎస్, వైద్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆర్టీసి, విద్యుత్ శాఖ, ఆర్టీజిఎస్, టెక్నాలజీ తదితర శాఖలోని వివిధ అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.




## వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి

**జిల్లాలో వెట్టిచాకిరి కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9 నంది పత్రిక వెట్టి చాకిరి నిర్మూలన చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా జిల్లాలో వెట్టి చాకిరీ కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనకు 50 సంవత్సరాలు పూర్తయి సందర్భంలో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న స్వర్ణోత్సవ ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వెట్టిచాకిరి వ్యవస్థ అనేది సామాజిక అన్యాయానికి ప్రతిగా నిలిచిందని ఇటువంటి దురాచారాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం గత ఐదు దశాబ్దాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 1976 సంవత్సరంలో వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమల్లోకి రావడం జరిగిందన్నారు. దేశంలో సమానత్వం మానవ గౌరవం హక్కుల పరిరక్షణకు బలమైన పునాది పడింది అన్నారు ప్రభుత్వం కార్మికుల హక్కుల పరిరక్షణ సంక్షేమ కోసం అనేక చట్టాలు పథకాలు అమలు చేస్తుందని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉండాలని అన్నారు ఎక్కడైనా పెట్టి చాకిరీ లేదా బలవంతపు శ్రమ జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా విడుదల చేసిన గోడ పత్రిక ద్వారా వెట్టి చాకిరి నిర్మూలన చట్టపరమైన చర్యలు ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో చైతన్యం పెంచి మానవ హక్కుల పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన చట్టం 1976లో దేశవ్యాప్తంగా రద్దు చేయడం జరిగిందని వెట్టి చాకిరి అనేది ప్రాథమిక హక్కుల ఉల్లంఘన మరియు చట్టానికి విరుద్ధమని అట్టి వాటిని ప్రోత్సహించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, అన్నారు. ఈ సందర్భంలో జిల్లా కార్మిక శాఖ అధికారి డా.ఆకన లక్ష్మి, క్రాప్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎస్.శ్రీను, డిపిఎం విజ్ఞాన కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, తదితర అధికారులు ఉన్నారు.



# తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

**అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకు**

**అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం**

**సర్పంచ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

**పౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ**

**పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యం**

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 09( నంది పత్రిక)




తెలంగాణలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలుఅప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది.ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

## పెరిగిన బంగారం, వెండి ధరలు... హైదరాబాద్‌లో తులం బంగారం రూ.1,60,000

బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,60,000, వెండి కిలో ధర రూ.2,70,000 వద్ద ఉన్నాయి. ఖరీదైన ఈ లోహాల ధరలు ఇటీవల భారీ దిద్దుబాటుకు గురయ్యాయి. బంగారం ధరలు రూ.1,80,000 నుంచి భారీగా పతనమై తర్వాత కాస్త కోలుకుంది. వెండి ధర అయితే దాదాపు సగం పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ఇటీవల డాలర్ పతనం కావడం కూడా కారణమని చెబుతున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో డిమాండ్ బాగా పెరిగిందని అంటున్నారు.

## పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమీషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు.

# రేపే రైతు భరోసా..




## పోలింగ్ కు ముందే నిధుల జమ
## ఒక్కొక్కరి ఖాతాలో రూ 6 వేలు..!?

**తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 9 ( నంది పత్రిక )** తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఈ రోజుతో ముగియనుంది. 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఇదే సమయంలో ప్రభుత్వం వ్యూహాత్మక నిర్ణయాలు అమలుకు సిద్దమైంది.రైతులు వేచి చూస్తున్న రైతు భరోసా నిధుల విడుదల పైన ఆసక్తి కర నిర్ణయం తీసుకుంది. పోలింగ్ కు ముందే రైతుల ఖాతాల్లో రూ 6 వేలు చొప్పున రైతు భరోసా నిధుల జమ చేసేలా కార్యాచరణ సిద్దం అయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిధులను ప్రభుత్వం సిద్దం చేస్తోంది. ఇప్పుడు ఈ నిర్ణయం రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా నిధుల విడుదలకు లైన్ క్లియర్ అయింది. రైతుల ఖాతాల్లో జమ ముహూర్తం ఖరారైంది. మున్సిపల్ ఎన్నికల వేళ ఈ నిధుల జమ పైన ప్రభుత్వం వ్యూహాత్మకంగా నిర్ణయం తీసుకుంది. ఇందుకు కావాల్సిన నిధులను ప్రభుత్వం బహిరంగ మార్కెట్ నుంచి పెద్ద మొత్తంలో రుణం తీసుకోనుంది. ఈ మేరకు ఆర్బీఐకి రూ.9వేల కోట్ల రుణం కోసం ఇండెంటు పెట్టింది.ఇందులో.. 13 ఏళ్ల కాల పరిమితితో రూ.2వేల కోట్లు, 16 ఏళ్ల కాల పరిమితితో రూ.2వేల కోట్లు, 21 ఏళ్ల కాల పరిమితితో రూ.2,500 కోట్లు, 27 ఏళ్ల కాల పరిమితితో రూ.2,500 కోట్ల మేర రుణాన్ని తీసుకోనుంది. ఈ నెల 10న ఆర్‌బీఐ నిర్వహించే ఈ-వేలం ద్వారా ఈ అప్పు ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. ఆ తదుపరి రైతుల ఖాతాలకు సొమ్మును బదిలీ చేసే అవకాశముంది. ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్ నుంచి ప్రభుత్వం ఎప్పుడూ రుణాలను సేకరించలేదు. తాజాగా సీఎం రేవంత్ రైతు భరోసా పథకం కింద రూ.9వేల కోట్లను పంపిణీ చేస్తామంటూ ఇప్పటికే స్పష్టం చేసారు.

**మున్సిపల్ పోలింగ్ వేళ నిధుల జమ..!** దీంతో.. ఇక ఇప్పుడు ఈ నిధులను రైతు భరోసా కింద విడుదలకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. యాసంగి సీజన్‌లో పంపిణీ చేయడానికి వ్యవసాయ శాఖ రైతుల జాబితాను సిద్ధంచేసింది. పదో తేదీన ఆర్బీఐ నుంచి ప్రభుత్వ ఖాతాలోకి నిధులు వచ్చిన వెంటనే.. 11వ తేదీన అర్హులైన వారి ఖాతాల్లో జమ అయ్యే అవకాశం కనిపిస్తోంది. అదే రోజున మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనుంది. దీంతో.. పోలింగ్ ప్రారంభానికి ముందే రైతుల ఖాతాల్లో నిధుల జమ అయ్యే అవకాశం ఉందని సమాచారం. కాగా.. పోలింగ్ వేళ ఈ నిధులను విడుదల చేసేందుకు రాజకీయంగా ఏమైనా అభ్యంతరాలు ఉంటాయా అనేది స్పష్టత రావాల్సి ఉంది. అయితే.. ఈ పథకం ఇప్పటికే అమలు చేస్తున్నది కావటంతో ఎన్నికల సంఘం నుంచి అభ్యంతరాలు ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో.. పదో తేదీన ప్రభుత్వ ఖాతాల్లోకి నిధులు జమ అయిన వెంటనే.. ఈ రోజు నుంచే రైతుల ఖాతాల్లోకి నిధుల జమ ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో.. ఈ నిధుల కోసం వేచి చూస్తున్న రైతుల కు భరోసా నిధులు జమ ఖాయంగా కనిపిస్తోంది.




## జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన అబ్దుల్ షఫి

### అభినందనలు తెలిపిన కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి, ప్రిన్సిపల్ కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం.






**కేసముద్రం, ఫిబ్రవరి 09(నంది పత్రిక):**కేసముద్రం మండలం లోని పెనుగొండ గ్రామానికి చెందిన అబ్దుల్ షఫీ వేదిక్ మాథ్స్ పరీక్ష పోటీలో ఉత్తమ ప్రదర్శనతో జోనల్ స్థాయి 7వ తరగతి విభాగంలో మొదటి స్థానం సంపాదించి ట్రోఫీ అందుకున్నారు. బ్రెయిన్ డీ సంస్థ తరుపున వేదిక్ మాథ్స్ పోటీలను నిర్వహించగా మహబూబాబాద్ లోని మహర్షి విద్యాలయంలో చదువుతున్న 7వ తరగతి విద్యార్థి అబ్దుల్ షఫీ మొదటి స్థానంలో నిలిచి ట్రోఫీ అందుకోవడంతో పాఠశాల కరస్పాండెంట్ సుధా అర్జున్ రెడ్డి, ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధా అర్జున్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు ఉపయోగపడుతాయని, తద్వారా విద్యార్థులకు విద్యతో పాటు అన్ని అంశాలలో పట్టుదల, నమ్మకం పెరుగుతుందన్నారు.

## జోరుగా సాగుతున్న మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్ ఎన్నికల ప్రచారం



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 ( నంది పత్రిక)** ములుగు వీధులలో ఇంటి ఇంటికి తిరిగి మహిళలకు, ప్రజలకు రేవంత్ రెడ్డి వైఫల్యాలను సత్యవతి రాథోడ్ వివరించారు.తెలంగాణ అభివృద్ధి లో భాగంగా ములుగును కొత్త మున్సిపాలిటీగా సృష్టించిన పార్టీ బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేశారు. నేలవిడిచి సాము చేస్తున్న రేవంత్ సర్కార్‌కు తెలంగాణ మునిసిపాలిటీ లు చెంపపెట్టులాంటి సమాధానమిస్థాయి ఆమె అన్నారు.ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏడవ వార్డు(7వ) బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైకానీ సునీత ఓదేలు యాదవ్,ఇరవై వార్డ్ (20వ) బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి అంగోత్ సరితా వినాయక్, కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ములుగు ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఓటర్లను అభ్యర్థించారు. అలాగేములుగు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,మాజీ జర్నలిస్ట్ బేతి సతీష్ ని కండువా కప్పి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,మాజీ జడ్పీటీసీ సకినాల భవాని,గై రుద్రమ దేవి, భూక్య జంపన్న,విజయ్,రమేష్,భిక్షపతి,వీరమల్లు,భద్రయ్య,కుమార్ పాడ్య, తదితరులు పాల్గొన్నారు

## నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ

మున్సిపల్ ఎలక్షన్లకు సంబంధించి ఈ నెల 10న పోలింగ్ మెటీరియల్ పంపిణీ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. 11న పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి టిఫిన్, భోజనం, స్నాక్స్ వంటివి అందజేయాలని ఆదేశించారు.

## కేసముద్రం మున్సిపాలిటీలో గులాబి జెండా ఎగరాలి

### మాజీ ఎంపి మాలోత్ కవిత.

### చివరిరోజు బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం.





**కేసముద్రం, ఫిబ్రవరి 09 (నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేయాలని, ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో మోసపోయి గోస పడుతున్నామని, మళ్లీ అదే తప్పు చేసి మోసపోవద్దని సూచించారు. ఇచ్చిన హామీలకే అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలో గెలిపిస్తే అభివృద్ధి చేస్తారన్న నమ్మకం లేదన్నారు. ఎలాగైనా కేసముద్రంలో కాంగ్రెస్ ను గెలిపించుకోవడానికి అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రజాభిమానం మెండుగా ఉన్న బిఆర్ఎస్ ను ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, కేసముద్రానికి ఒక గుర్తింపు తీసుకువచ్చిన నాయకులు ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ప్రజాసేవ చేసే నాయకులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో కవిత వెంట కేసముద్రం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మెదక్ జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు

మెదక్ జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీ లకు సంబంధించి ఈ నెల 11న జరగనున్న ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గొడవలకు పాల్పడినట్లయితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో సుమారు 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఇందులో 21 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టినట్లు వివరించారు. 1,206 మంది నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందస్తు బైండోవర్ చేసినట్లు చెప్పారు.

## ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.

### ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్.



**కేసముద్రం, ఫిబ్రవరి 09(నంది పత్రిక):**సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు మున్సిపాలిటిలలో జరిగే ఎన్నికలను సజావుగా నిర్వహించడానికి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ విభాగం సిబ్బంది కీలక పాత్ర వహించాలని సూచించారు. ఎన్నికల విధులలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి విషయానికి సంబంధించి సమాధానం ఆర్వో బుక్ లో ఉంటుందనీ తెలిపారు. ఇప్పటికే పిఓ, ఏపీఓ, ఓపిఓలు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, సెంటర్లను తనిఖీ చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, నోడల్ అధికారి డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయు టీఎస్ లక్ష్యం...

### సంఘం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్...

### ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడేదే పీఆర్టీయు టీఎస్..

### మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి...



**కేసముద్రం,ఫిబ్రవరి 9:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయు టీఎస్ లక్ష్యం అని ఆ సంఘం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్ అన్నారు.పీఆర్టీయు ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘమును 1971లో శ్యామల యాదగిరి స్థాపించినట్లు తెలిపారు. ఈ సంఘం అంచలంచెలు గా ఎదుగుతూ ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరిస్తూ అనేక సౌకర్యాలను పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు జీవోల ద్వారా తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈరోజు ఉపాధ్యాయులు అనేక రకాల సౌకర్యాలను పొందుతున్నారని, పీఆర్టీయు టీఎస్ రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వం గల సంఘంగా పేరుగాంచిందని,ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో గతంలో మంచి పీఆర్సీ సాధించినట్లు గోపాల శ్రీధర్ తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేసే ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ అని గోపాల శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పోరాడే ఏకైక సంఘం పీఆర్టియు టీఎస్ మాత్రమే అని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యా యులకు ఎల్ టి సి, మెడికల్ లీవ్, చైల్డ్ కేర్ లీవ్ ,అబార్షన్ లీవ్, స్పెషల్ కాజువల్ లీవ్ తదితర అనేక సౌకర్యాలను జీవోల ద్వారా కల్పించినట్లు బీరం జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పుల శంకర్, జనార్ధన్, రమేష్, హరినాథ్, పూర్ణచందర్, సత్యనారాయణ, ఉపేందర్, నాగయ్య, శ్రీనివాస్, రాజు, యాదగిరి, కపిల్, పద్మశ్రీ, సువర్ణ, సరిత, శోభ, కరుణ, మేరీ, సుప్రియ తో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ

మద్యం ప్రియులకు మున్సిపల్ ఎన్నికలు షాక్ ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కీలక ప్రకటన చేసింది. రెండు రోజుల వైన్స్ బంద్ కానున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమవుతోంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. 13 ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఆయా మున్సిపాలిటీల పరిధిలోని మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 9వ తేదీ నుంచి సాయంత్రం 5 గంటల నుంచి 11 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయాలని ఎన్నికల, ఆబ్కారీ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా 13వ తేదీ వరకు ఫలితాల నేపథ్యంలో వైన్స్, బార్లు మూసివేయనున్నారు. మరోవైపు.. సోమవారంతో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సాయంత్రానికి మైకులు మూగబోయాయి. గతానికి భిన్నంగా ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపించాయి. వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఒకరిపై మరొకరు పై చేయి సాధించాలన్న పట్టులతో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలతో పాటు ఆయా పార్టీల నుంచి రెబల్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్దులు ప్రచారంలో మునిగి తేలారు. ర్యాలీలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటల మోతలతో ప్రచారాన్ని హోరెత్తించారు. చివరి రోజు సుడిగాలి పర్యటనలకు నేతలు సిద్ధం అయ్యారు.

# కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్దే బిజెపి ధ్యేయంగా మేనిఫెస్టో విడుదల.



కేసముద్రం, ఫిబ్రవరి 09(నంది పత్రిక): కేసముద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బిజెపి ఎన్నికల కార్యలయంలో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా 'వికసిత్ కేసముద్రం-బిజెపి సంకల్ప పత్రం' మేనిఫెస్టోను బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవినాయక్ బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లుతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసముద్రం మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలలో అంగబలం, ఆర్థిక బలం కలిగిన అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు, అతి సామాన్య బిజెపి అభ్యర్థుల మద్య పోటి జరుగుతుదని, అధికార పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ అధికార దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. నగరాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర నిధులే కీలకమని, బిజెపి గెలిస్తేనే కేంద్రం నుండి నేరుగా నిధులు వస్తాయని రవి నాయక్ స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీలు, అమృత్ పథకం వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా పట్టణాల రూపురేఖలు మార్చవచ్చని, ఆ నిధులు సక్రమంగా వినియోగం కావాలంటే బిజెపికి అధికారం ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అండతో తెలంగాణలోని మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి బిజెపి వైపు నిలవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి వైపు ప్రజలందరూ చూస్తున్నారని, కేసముద్రం మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను గెలిపించి పట్టణ అబివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కేసముద్రం మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగురవేయండని ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కేసముద్రం మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసే దిశగా ప్రజలకు అండగా బిజెపి కౌన్సిలర్లు ఉంటారని, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలని ప్రజలను కోరారు. కేసముద్రం మున్సిపాలిటి ఎన్నికల ఇంచార్జ్ కుసుమ సతీష్ మాట్లాడుతూ కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతోనే పట్టణాల్లో అభివృద్ధి సాధ్యమవుతోందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టిస్తోందని అన్నారు. సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి, కీలక హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసామని, మేనిఫెస్టో అమలుకు బిజెపి పాటు పడుతుందన్నారు. మోదీ



నాయకత్వంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గ్రామాలు పట్టణాల అభివృద్ధి జరిగితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ మదన్ నాయక్, మున్సిపాలిటీ అభ్యర్థులు వోలం శ్రీనివాస్, బానోత్ పద్మ, ఉప్పునూతుల సంధ్య, వెలిశాల రమ్య, మంద బాబు రావు, గాంతి అరుణ, రామడుగు వెంకట చారి, బోగోజు నాగేశ్వర చారి, బెజ్జం రాజేశ్వరి, ధరావత్ రంగమ్మ, ఎం.డి ఖాసిం, బానోత్ శారద, నగరబోయిన చంద్రకళ, జుజ్జురి వీరభద్ర చారి, బానోత్ సునీత, సీనియర్ బిజెపి నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మినారాయణ, గాంతి వెంకట్ రెడ్డి, వేముల సతీష్ రెడ్డి, జాతోతు సురేష్, బెజ్జం సురేష్, బొద్దుల సతీష్, మల్యాల రాములు, వెలిశాల సవీన్, బానోత్ రాము, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి ఓట్లు వేసి - అభివృద్ధికి బాటలు వేయండి...





**- మన గ్రామాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం...**

**ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే నాయకుడు వంగ సుమలత రవి యాదవ్...**

**వీవర్స్ కాలనీ నందు కూడా కళాతోరణం ఏర్పాటు చేస్త...**

**పద్మశాలి కమ్యూనిటీ హాల్ నందు గల వంట గదిని నిర్మాణం చేయిస్తా...**

**యువతకి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేపిస్తా...**

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 ( ప్రజా ప్రతిభ ) సోమవారం ములుగు పట్టణ కేంద్రంలోని మాధవరావు పల్లె గ్రామంలో మున్సిపల్ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు అభ్యర్థి శ్రీమతి వంగ సుమలత - రవి యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటి పారుదల, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి, వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే ములుగు గ్రామ పంచాయతీని మున్సిపల్ చేశా అని, గిరిజన విశ్వ విద్యాలయానికి స్థలాన్ని కేటాయించి గిరిజన విద్యాలయ తరగతులు ప్రారంభించిన అని, ములుగు పట్టణంలో అంతర్గత రోడ్లు, పత్తిపల్లి రోడ్డుకు సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డును మంజూరు చేశానని, ములుగు పట్టణ కేంద్రంలో అధునాతన బస్టాండ్ ఏర్పాటు చేస్తున్న అని, అలాగే నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపడానికి ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ కర్మాగారం ఏర్పాటు చేశానని, టాస్క్ ద్వారా గ్రామంలో పేద విద్యార్థులకు శిక్షణ అందించి, ఐటీ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తున్నానని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ములుగు పట్టణ కేంద్రంలో రోడ్లు వెడల్పు చేసి, అన్ని విధుల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేసి అధునాతన పట్టణ కేంద్రంగా తీర్చిదిద్దుతా అని, 7వ వార్డుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ఏడవ వార్డును అభివృద్ధి చేస్తానని, మీరు మీ బాధ్యతగా ఓటు వేసి వంగ సుమలత రవి యాదవ్ గారిని గెలిపించండి, నా బాధ్యతగా మాధవరావు పల్లె గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని, వర్షం పడగానే మురికి నీరు ఇంట్లోకి రాకుండా డ్రైనేజ్ వ్యవస్థను తీసుకొస్తానని, అలాగే యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని, ఉద్యోగ మేళా ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, వీవర్స్ కాలనీ నందు కళాతోరణం నిర్మిస్తానని, పద్మశాలి కమ్యూనిటీ హాల్ నందు వంట గదిని నిర్మిస్తానని హామీ ఇస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి వంగ సుమలత రవి యాదవ్ గార్లను గెలిపించగలరని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# బి.ఆర్. ఎస్ లో చేరిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 9( ప్రజా ప్రతిభ) ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బేతి సతీష్ యాదవ్ బీ.ఆర్.ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు బి. ఆర్. ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్టీ లో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు లు సతీష్ కి కండువా కప్పి బి. ఆర్. ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బి. ఆర్. ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజులు బీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. మేధావులు, వక్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీడియా లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసిన సతీష్ పార్టీలో చేరడం అభినందనీయమని కొనియాడారు. బి. ఆర్.ఎస్ పార్టీ బలోపేతానికి సతీష్ కృషి చేయాలని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న సతీష్ తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ములుగు జిల్లా కోసం జర్నలిస్ట్ లతో కలిసి బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్ నుంచి ములుగు వరకు పాదయాత్ర నిర్వహించిన సతీష్ కి తమ పార్టీ లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం వారు సతీష్ సమావేశమై పార్టీ బలోపేతం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, పోరిక గోవింద్ నాయక్, సకినాల భవాని, భూక్య జంపన్న, ములుగు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, నర్సాపూర్ సర్పంచ్ గై రుద్రమదేవి, సీనియర్ నాయకులు బిక్షపతి, లింగాల రమణారెడ్డి, పోశాల వీరమల్లు, చింతి రెడ్డి ప్రసాద్ రెడ్డి, చింతి రెడ్డి అనోజ్ రెడ్డి, చింతి రెడ్డి రవీందర్ రెడ్డి, వీరబోయిన సాంబయ్య యాదవ్, సోమిరెడ్డి రవి, బోయిని చిన్న రవి, మెరుగు సతీష్, భాష వేణి అశోక్ యాదవ్, బోయిన సాదయ్య, కొలనుపాక రవీందర్, గువ్వ వీరస్వామి, భాషవేన జ్ఞానేందర్ యాదవ్, చింతం ప్రకాష్, చల్లగుండ రాజు, కార్పోతుల సత్యం, మూల రత్నాకర్, జనగాం రవీందర్, పోరిక హర్జి నాయక్, ఆషాడపు దేవేందర్, ఎండి అలీ మియా, విజేందర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ గ్లాస్ లో ఉడికిన అన్నం.

## ప్లాస్టిక్ వాడొద్దంటూ ప్రజలకు హితవు.





కేసముద్రం, ఫిబ్రవరి 09(నంది పత్రిక): ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనర్థాలను కొని తెచ్చుకుంటున్నామని, వాటిని వాడొద్దంటూ ప్రజలకు హితవు పలికేలా ప్లాస్టిక్ గ్లాస్ లో అన్నం వండి చూపాడు మండలంలోని మహమూద్ పట్నం గ్రామ మాజీ సర్పంచ్ భర్త ఎషబోయిన ఎల్లయ్య. గ్రామ ప్రజల సమక్షంలోనే గ్లాస్ లో బియ్యం వేసి వండి చూపించాడు. అన్నం తయారయ్యింది కానీ గ్లాస్ కు మాత్రం ఏం కాలేదు. ఇంత పెద్ద మొత్తంలో వేడి చేసినా గ్లాస్ కాలలేదంటే వాడుతున్న కెమికల్స్ ఎంత ఎక్కువగా వాడుతున్నారు. ప్రభుత్వాలు ఎలా అనుమతులిస్తున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వాటిని భూమిలో వేసినా కరగవని దాని వల్ల భూమి నుండి రావాల్సిన పోషకాలు అందకుండా పోతాయాని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం, అభివృద్ధిలో భాగస్వాములవుదాం.

## మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



కేసముద్రం, ఫిబ్రవరి 09(నంది పత్రిక):మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డుల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో లో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డిలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. అలాగే 16 వార్డుల పరిధిలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజలకు అవసరమైన సేవలను మరింత సమర్థంగా అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు అందించి, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు,వృద్ధులకు అన్నదానం.



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 ( నంది పత్రిక) ములుగు జిల్లా కేంద్రానికి చెందిన గుడెల్లి కావ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని రామాలయం ఆలయ ప్రాంగణంలోవికలాంగులకు,వృద్ధులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించబడిందిఈ సందర్భంగా గూడెల్లి కావ్య ఫౌండేషన్ చైర్మన్ గుడెల్లి కేతమ్మఓదెలు మాట్లాడుతూ మా కూతురి పేరుమీద ఏర్పాటుచేసిన కావ్యాఫౌండేషన్ వికలాంగులు మరియు వృద్ధులుఈ అన్నదానంను ప్రతిసోమ,మంగళవారములను సద్వినియోగం చేసుకోగలరని ఓదెలు అన్నారు .ఇవాళ జరిగిన వికలాంగుల వృద్ధుల అన్నదానంను విజయవంతం చేసిన దాతలకు గూడెల్లి కావ్య ఫౌండేషన్ చైర్మన్ గుడెల్లి కేతమ్మ ఓదెలు ధన్యవాదాలు. తెలిపారు

# రాష్ట్ర ప్రాజెక్టులపై దృష్టి పెట్టండి

## కేంద్ర నిధులపై ఒత్తిడి పెంచాలి

## బలవంతపు భూ సేకరణలు సరికాదు

## సిపిఎం నేతల డిమాండ్

రాష్ట్రంలో కీలకమైన పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేంద్రం నుండి ఎంత వరకు సాధించారో చెప్పాలని సిపిఎం నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నిధుల మాట పక్కనబెట్టి రాష్ట్రానికి హక్కుగా రావలసిన నిధులే రావడంలేదని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని అంటున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం నుండి పన్నుల వాటా రూపంలో రూ. 40,807.28 కోట్లు రావలసి వుండగా, డిసెంబరు వరకు వచ్చింది రూ. 28,846.67 కోట్లు అని, ఇందులో రావలసిన నిధుల్లో 30 శాతం రాలేదని ఆ ఆర్టీ నేతల వి. రాంభూపాల్ అభిప్రాయపడ్డారు. అలాగే గ్రాంట్ల రూపంలో రావలసిన రూ. 32,284.40 కోట్లలో కేవలం రూ. 8,771.67 కోట్లు అంటే 27.17 శాతం మాత్రమే వచ్చాయన్నారు. కేంద్రం నుండి రావలసిన నిధులు పూర్తిగా రాకపోవడం, రాష్ట్ర పారిశ్రామిక, వ్యవసాయ, సేవారంగాల్లో ఆశించిన అభివృద్ధి సాధించలేకపోవడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజురోజుకు అప్పుల్లో కూరుకుపోతోంది. 2025-26 సంవత్సరానికి రూ. 33,185.97 కోట్ల లోటు వుంటుందని బడ్జెట్లో అంచనా వేయగా, 2025 డిసెంబర్ నాటికే రూ. 60,480.55 కోట్ల లోటుకు చేరింది.

# బీఆర్ఎస్ కు మద్దతివ్వండి.. ప్రజలకు విజ్ఞప్తి!

## ములుగును అభివృద్ధి చేసింది కేసీఆరే...

## కాంగ్రెస్ వైఫల్యాలకు ఓటుతో సమాధానం ఇవ్వాలి

## బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9( నంది పత్రిక ) ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలకు కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. ములుగు జిల్లాను ఏర్పాటు చేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.సమ్మక్క-సారలమ్మ జాతరకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం రావడంలో కేసీఆర్ ప్రభుత్వ కృషి ఉందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణంలో పారిశుధ్యం, తాగునీరు, గృహ సమస్యలు తీవ్రంగా పెరిగాయని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో 5 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చామని, రైతు బంధు, రైతు భీమా పథకాలు సమర్థంగా అమలయ్యాయని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ములుగు జిల్లాను రద్దు చేసే కుట్ర జరుగుతోందని, దీనిపై మంత్రి సీతక్క స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నిక సామాన్య ప్రజలు-కాంగ్రెస్ నాయకుల మధ్య పోరాటమని, ములుగు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరేలా ఓటర్లు సహకరించాలని లక్ష్మణ్ బాబు కోరారు

# 11న మున్సిపల్ పరిధిలో సెలవు

ఈ నెల11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎన్నికలు జరిగే కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు ఈ నెల 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం వినియోగిస్తున్న విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ 10, 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటించారు.

నంది పత్రిక
మంగళవారం 10 - 02 -2026

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు





## భృంగి వాహనసేవ పై ఆదిదంపతులు

**శ్రీశైలం. ఫిబ్రవరి 09 . (నంది పత్రిక ):** శ్రీశైలంలో మహాశివరాత్రి పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు శ్రీ స్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.

భృంగి వాహనసేవతో బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది.ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన,

రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ తేష్, విక్కన్న స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

## శ్రీశైలం మల్లన్న భక్తులకి మహా కష్టాలు



**శ్రీశైలం ఫిబ్రవరి 09(నంది పత్రిక)** వృద్ధులు వికలాంగులు చిన్నపిల్లలు తల్లిదండ్రులు శివ స్వాములు శ్రీశైలం వచ్చే ప్రతి ఒక్కరూ భక్తితో మల్లన్న దర్శనం కోసం అష్ట కష్టాలు పడాల్సి వస్తుంది సోమవారం కావడంతో శ్రీశైలం క్షేత్రానికి వేలాది మంది భక్తులతో తరలి రావడంతో దర్శనం కోసం భక్తులు పడ్డ ఇబ్బందులు ఆగ్రహానికి గురిచేసాయి ఈవో డౌన్ డౌన్ వి వాంట్ జస్టిస్ అంటూ భక్తులు నినాదిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు ఏర్పాట్లపై దృష్టి సరించాల్సిన అవసరం ఉంది



## తిరుమల లడ్డూ కౌంటర్లలో ఆన్‌లైన్ పేమెంట్ క్యూఆర్ కోడ్‌తో విక్రయానికి యోచన

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు సులభంగా లడ్డూలు పొందేలా టీటీడీ ఆలోచనలు చేస్తోంది. లడ్డూ విక్రయ కేంద్రంలోని ప్రతి కౌంటర్ వద్ద యూపీఐ పేమెంట్‌కు అవకాశం కల్పించనుంది. దీంతో చిల్లర కోసం వెతుక్కునే పనిలేకుండా పోనుంది. అలాగే ఆన్‌లౌన్ పేమెంట్‌తో నగదు లెక్కింపు సమసయా తీరనుందని అంటున్నారు. ఏటా లడ్డూల విక్రయాలు భారీగా పెరుగుతున్నాయి. కౌంటర్ వద్ద భక్తులు నగదు చెల్లించి లడ్డూలు పొందుతున్నారు. శ్రీవారి ఆల యం వెనుకభాగంలోని లడ్డూ విక్రయ కేంద్రంలో గతేడాది కియోస్క్ యంత్రాలను టీటీడీ అందుబాటులోకి తెచ్చింది. ఇటీవల యూపీఐ పేమెంట్లు చేసే వారి సంఖ్య పెరిగిన క్రమంలో ఈ నూతన యంత్రాలను అందుబాటులో ఉంచింది. కావాల్సిన లడ్డూల సంఖ్య ఎంపిక చేసి యూపీఐ ద్వారా పేమెంట్ చేస్తే వచ్చే రశీదు ఆధారంగా కౌంటర్‌లో లడ్డూలు పొందవచ్చు. అయితే, ఈ యంత్రాల వద్ద ఇటీవల రద్దీ అధికం కావడం, యంత్రాల్లో సాంకేతిక ఇబ్బందులు, మళ్లీ లడ్డూల కోసం కౌంటర్ క్యూలైన్లలో నిలబడడం తదితర కారణాల నేపథ్యంలో కౌంటర్ల వద్దే పేమెంట్ క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. తద్వారా అదనంగా కియోస్క్ యంత్రాల ముందు నిలబడే అవసరం ఉండదని, నేరుగా కౌంటర్‌లోనే లడ్డూలు పొందవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ సర్వీసును ఇచ్చేందుకు ఓ బ్యాంక్ కూడా ముందుకు వచ్చినట్లు సమాచారం. తొలుత ప్రయోగాత్మకంగా కొన్ని కౌంటర్లలో ఈ విధానాన్ని అమలుచేసి వచ్చే ఫలితాలను బట్టి అన్ని కౌంటర్ల వద్ద ఏర్పాటు చేయాలని టీటీడీ అధికారులు ఆలోచిస్తున్నారు.

## భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు

### రూ. 5,000 కోట్ల దందాను పసిగట్టిన జిఎస్టీ ఇంటిలిజెన్స్

హైదరాబాద్‌లో భారీ ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్ గుట్టు రట్టు అయ్యింది. ఫినటెక్ ముసుగులో రూ. 5,000 కోట్ల దందాను డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ పట్టుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో డొల్ల కంపెనీలతో కోట్లాది రూపాయల మళ్లింపు చేస్తున్నట్లు డీజీజీఐ గుర్తించింది. 5 వేల కోట్ల రూపాయలు టాక్సీ ఎగ్గొట్టి దుబాయ్‌కి మళ్లించినట్లు తేలింది. టెక్నాలజీని వాడిన హైదరాబాద్ వాసులు బ్యాంకులకే టోకరా వేశారు. ఓటీపీ లేకుండానే 5 వేల కోట్లు నిధుల బదలాయింపు జరిపారు. దుబాయ్ కేంద్రంగా 'మాస్టర్ మైండ్' కొనసాగింది.. హైదరాబాద్‌లో తీగ లాగితే కదిలిన డొంక కదిలింది. నిబంధనలకు విరుద్ధంగా రియల్ మనీ గేమింగ్.. జీఎస్టీ ఎగ్గొట్టేందుకు ఎస్క్రో ఖాతాల వినియోగించినట్లు డీజీజీఐ తెలిపింది. ఓషియానిక్ వెబ్ సొల్యూషన్స్, వెబ్‌విన్ సొల్యూషన్స్ అనే నకిలీ కంపెనీల ద్వారా నిధుల మళ్లించారు. వెబ్‌సైట్ల ద్వారా అక్రమ దందా సాగింది. బ్యాంకింగ్ వ్యవహారాలను దుర్వినియోగం చేసి, ఆడిట్‌కు దొరక్కుండా జాగ్రత్తపడ్డారు కేటుగాళ్లు. 'విగోఫిన్' డైరెక్టర్లు ప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలపై అధికారుల నిఘా పెట్టారు.

## తిరుమలలో సొంత డెయిరీపై ఆలోచించాలి !

తిరుమల పవిత్రతను కాపాడేందుకు తీసుకునే చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుంది. ఎందుకంటే దాదపు ఏడాదిన్నరగా తిరుమల లడ్డూ కల్తీ చుట్టూనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ విషయంలో సిట్ దర్యాప్తు సాగుతోంది. ప్రత్యేక విచారణలు చేపట్టారు. మరో ఏకసభ్య కమిటీ వేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక తిరుమల పవిత్రత దెబ్బతినకుండా, రాజకీయాలకు తావు లేకుండా కఠిన చర్యలకు అసవరమైన నిర్ణయాలు తీసుకోవడంలో దృష్టి పెడితే మంచిది. తిరుమలలో తీసుకునే నిర్ణయాలను ఇప్పుడు ఎవ్వరూ ప్రశ్నించరు. భక్తులకు వసతి పెంచడం, సౌకర్యాలు పెంచడం, శీఘ్రగతిన దర్శనాలు కల్పించడంలో ప్రధాన నిర్ణయాలు జరగాలి. తిరుమలలో సామాన్యులకు సత్వర దర్శనం అన్నది కలగా మారింది. విఐపిల తాకిడి పెరుగుతోంది. స్వామిని దర్శించుకున్న వారే ఇంకా దర్శించుకుంటున్నారు. అలాగే తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం జరగాల్సి ఉంది. లడ్డూలను తాటాకు బుట్టల్లో సరఫరా చేస్తామని గతంలో ప్రకటించినా అమల్లోకి రాలేదు. మంచినీటి సమస్యలు రాకుండా చూడాలి. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటుపై ఆలోచన చేయడం లేదు. ఇకపోతే తెలంగాణ నేతల సిఫార్సులపై వివక్ష ఇంకా కొనసాగుతోంది. ఈ వివక్ష తొలగిపోవాలి. తెలంగాణ నేతలను చిన్నచూపు చూడడం ద్వారా ప్రభుత్వం ఈ ప్రాంతా ప్రజలను అవమానపరుస్తోంది. తిరుమల కొండల్లో పచ్చదనం పెంచాల్సి ఉంది. అడువుల్లో సామాజిక వనాలు పెరగాలి. ఇవన్నీ వదిలేసి ఇంకా కల్తీ నెయ్యి వ్యవహారంతో టిడిపి కూటమి ఒకవైపు, వైకాపా నేతలు మరో వైపు అన్నట్లుగా విమర్శలు, ప్రతివిమర్శలు చేయడం సరికాదు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ ఘటనలు దిగజారుతున్న రాజకీయ విలువలకు పరాకాష్టగా మారాయి. తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు జోక్యంతో సిబిఐ ఏర్పాటు చేసిన సిట్ నివేదిక బహిరంగ పరచకుండానే అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ స్వంత వ్యాఖ్యానాలతో రాజకీయంగా లబ్ది పొందే చర్యలకు దిగారు. లడ్డూ ప్రసాదంలో కొవ్వు అంటూ అధికార కూటమి చేసిన ప్రచారానికి ప్రాయశ్చితంగా యజ్ఞాలు, యాగాలు, పూజలకు వైసిపి నాయకులు తెరతీసారు. దీనికి పోటీగా లడ్డు కల్తీ చేసిన వైసిపి నేతలంటూ అనేక జిల్లాల్లో పేరు, ఊరు లేని బ్యానర్లు వెలిశాయి. పరస్పర విమర్శలతో మొదలై, హద్దులు దాటిన వ్యక్తిగత విమర్శలకు చేరి, దాడులకు, గృహ దహనాల వరకు ఆ వివాదం విస్తరించింది. తిరుపతి లడ్డు కోట్ల మంది ప్రజల విశ్వాసంతో ముడిపడిన సున్నితమైన అంశం. తమ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రసాదం పవిత్రంగా వుండాలని కోరుకుంటారు. అలాంటి లడ్డూలో ఆవు కొవ్వు, ఇతర జంతువుల కొవ్వుల లాంటివి కలిశాయని ముఖ్యమంత్రి చెప్పడంతో తక్షణం నిజానిజాలు తేల్చి దోషులకు శిక్ష వేసివుంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ మతానికి అపచారం జరిగిందంటూ కనకదుర్గమ్మ గుడి మెట్లు కడిగారు. ఇలా కాకుండా నిజాలు నిగ్గుతేల్చి దోషులను కోర్టు ముందు నిలబెట్టి ఉంటే బాగుండేది. అన్నింటికి మించి తిరుమల శ్రీవారు కోట్లకు పడగలెత్తారు. ఆయనకు వందలాది గోవులు కూడా ఉన్నాయి. నిజానికి చిత్తశుద్ధి ఉంటే గోశాలలను విస్తరించి, సొంత డెయిరీ ఏర్పాటు చేసివుంటే పేచీ వచ్చేది కాదు. గోశాలలను పెంచి, డెయిరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యా కొంత తీరుతుంది. నెయ్యి కల్తీ సమస్య ఉత్పన్నం కాదు. కల్తీ తీవ్రమైన ఆరోపణ కాబట్టి సంబంధిత అధికార సంస్థల ద్వారా నేరాన్ని నిరూపించి నిందితులకు శిక్షపడేలా చేయడం ప్రభుత్వ బాధ్యత. అందుకోసం నియమించిన సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. నివేదికలో ఏముందో ప్రకటించకుండానే మరో కమిటీ వేయడంలో అర్థం లేదు. నిజానికి కల్తీ నెయ్యి వ్యవహారం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీసేందుకు జరిగిన కుట్ర అనడంలో సందేహం లేదు. హిందూ మతంపై దాడి అని అనడంలోనూ సందేహం లేదు. గతంలో జరిగిన రామతీర్థం, అంతర్వేది, దుర్గ గుడి విగ్రహాల విధ్వంసం, రథాలు కాలిపోవడం లాంటి విషయాలను ప్రస్తావించి ఇదంతా హిందూ మతాన్ని దెబ్బతీసి నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్ర అని పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆరోపించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల చర్యలు అంతిమంగా తమ రాజకీయ పబ్బం గడుపుకునేలా తయారయ్యాయి. ఈ సమస్యలనే ఇక ఇంతటితో ముగించాలి. తిరుమల శ్రీవారికి అవసరమైన ఆవునెయ్యిని పొందేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. తిరుమలలో డెయిరీ ఏర్పాటు చేస్తే మరీమంచిది. శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దక్కగలదు. వేలకోట్లు వృథా చేసే బదులు శ్రీవారికి అవసరమైన నెయ్యి, పాలు, వెన్న, మీగడలను పొందేందుకు ఇదే సరైన సమయం. డబ్బులకు కొదవ లేదు. గోవులకు కొదవ లేదు. చంద్రబాబు హెరిటేజ్ నడిపిన అనుభవంతో తిరులమ శ్రీవారి కోసం ఓ మంచి డెయిరీ ఏర్పాటు చేస్తే మంచిది. సుగంధ ద్రవ్యాలను కూడా కొండపై పండించే అవకాశలను పరిశీలించాలి. పూదోటలను విస్తరించాలి. ఆ దిశగా కూటమి నేతలు ఆలోచనలు చేయాలి. సమర్థులైన అధికారులు, బోర్డు ఛైర్మన్, సభ్యులు, ఉన్నప్పుడే ఇది సాధ్యం అవుతుంది. రాజకీయ తాబేదార్లకు బోర్డును అప్పగించినంతకాలం ఇది ఇది సాధ్యం కాదు. ఇకపోతే తిరుమల కల్తీ వ్యవహారాన్ని కోర్టుల తుది తీర్పుకు వదిలేయాలి. అప్పటి వరకు రాజకీయ విమర్శలకు దిగకపోవడం మంచిది.

## రాజకీయంగా దెబ్బతీసే కుట్ర

అనుష్కా యాదవ్ అనే మహిళతో తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లు, ఇప్పుడు ఆమెతో తాను కుమార్తెను కన్నట్లు వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్‌పెద్ద కుమారుడు, ఆర్జేడీ బహిష్కృత నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తెలిపారు. ఆర్జేడీ నేతలు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అనుష్కా యాదవ్ అనే మహిళతో తనకు సంబంధాలు ఉన్నట్లు వస్తున్న వార్తలపై తేజ్ ప్రతాప్ అభ్యంతరం తెలిపారు. ఆధారరహితంగా వదంతులు వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్ర వెనక మహువా నియోజకవర్గ ఆర్జేడీ ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఉన్నాడన్నారు. తన సోదరుడు తేజస్వీ యాదవ్‌కు సన్నిహితులైన పలువురు ఆర్జేడీ నేతలు తన రాజకీయ జీవితాన్ని దెబ్బతీయడానికి కుట్ర పన్నుతున్నారని చెప్పారు. అందులో భాగంగానే ఓ మహిళతో తనకు అక్రమ సంబంధం ఉన్నట్లు తప్పుడు వార్తలు సృష్టించి పార్టీ నుంచి బహిష్కరించేలా చేశారని తేజ్ ప్రతాప్ ఆరోపించారు. ఇప్పుడు ఆ మహిళకు కుమార్తె పుట్టినట్లు వస్తున్న వార్తలు తనను తీవ్ర వేదనకు గురి చేస్తున్నాయన్నారు.

## ములుగులో ముగిసిన ప్రచార పోరు

**త్రిముఖ పోటీలో ఉత్కంఠ.. - ఓటరు తీర్పుపై అభ్యర్థి సమాలోచన**

**11న పోలింగ్కు స్థానిక సెలవు.. - మొదలుకానున్న నిశ్శబ్ద రాజకీయం**



**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 9 (నంది పత్రిక )** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం సోమవారంతో అధికారికంగా ముగిసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా చివరి రోజు వరకు హోరాహోరీ ప్రచారం సాగింది. అన్ని వార్డుల్లో అభ్యర్థులు ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేశారు.మంత్రి సీతక్క సొంత నియోజకవర్గం కావడంతో కాంగ్రెస్ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఆమె స్వయంగా వార్డులన్నింటిలో పర్యటించి అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రస్తావిస్తూ ఓటర్ల మద్దతు కోరారు. బీఆర్ఎస్ తరఫున ఎన్నికల ఇన్చార్జ్ సత్యవతి రాథోడ్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బీజేపీ తరఫున ఎంపీ ఈటల రాజేందర్ ప్రచారంలో పాల్గొని పార్టీ అభ్యర్థులకు ఊతమిచ్చారు. ప్రచారంముగిసిన తర్వాత నిశ్శబ్ద కాలంలో ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన నిఘా అవసరమని ప్రజలు కోరుతున్నారు. పోలింగ్ సందర్భంగా ఈ నెల 11న స్థానిక సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ దివాకర ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఇక ములుగు మున్సిపాలిటీ భవితవ్యాన్ని ఓటరు తీర్పే నిర్ణయించనుంది.

## సిడబ్ల్యుఎఫ్ఐ ఆల్ ఇండియా జాతీయ కమిటీలో జిల్లా వాసులకు చోటు.

**జాతీయ కార్యదర్శిగా వంగూరు రాములు.**

**జాతీయ కమిటీ సభ్యుడిగా తాడబోయిన శ్రీశైలం ఎన్నిక.**



**కేసముద్రం, ఫిబ్రవరి 09(నంది పత్రిక):** ఫిబ్రవరి 6 నుండి 8 వరకు రాజస్థాన్ రాష్ట్రం శిఖర్ పట్టణంలో జరిగిన 11 వ జాతీయ మహాసభలో మహబూబాద్ జిల్లా గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామంకు చెందిన వంగూరు రాములు జాతీయ కార్యదర్శిగా, కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన తాడబోయిన శ్రీశైలం జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వంగూరు రాములు చిన్ననాటి నుండి గ్రామంలో వ్యవసాయ కార్మికులకు జరుగుతున్న దోపిడీపై అనేక కూలీ పోరాటాలకు నాయకత్వం వహించి కూలీ రెట్లు పెంచేలా చేశారు.1995 లో యువజన సంఘం గార్ల మండల కార్యదర్శిగా 1997 నుండి డివైఎఫ్ఐ ఇల్లందు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శిగా ఉంటూ యువజన సమస్యలు, సారా వ్యతిరేక పోరాటం, అవినీతి అధికారులపై పోరాటం, ఆటల పోటీలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అనేకం నిర్వహించారు. 2000 సంవత్సరం నుండి సిఐటియు కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఉంటూ గ్రామ సేవకులు (వీఆర్ఏ), గ్రామ పంచాయతీ, మునిసిపల్ యూనియన్, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ యూనియన్ సంఘాల జిల్లా నాయకునిగా ఉంటూ ఆయా కార్మికుల సమస్యలుపై అనేక ఉద్యమాలు చేసి ఆయా సంఘాల కార్మికుల వేతనాలు పెంపు, ఉద్యోగ భద్రత, వారి హక్కుల రక్షణ కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. 2008 నుండి సిఐటియు రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ వీఆర్ఏ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉండి 80 రోజుల పాటు సుదీర్ఘ సమ్మె పోరాటం చేసి వారికి ప్రమోషన్స్, వేతనాలు పెంపులో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఏర్పాటు నుండి తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షుడుగా ఉంటూ 2025 అక్టోబర్ లో హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. 2026 జనవరి 6, 7, 8 తేదీలలో జరిగిన సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ మహాసభలలో జాతీయ కార్యదర్శిగా 2వ సారి తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మారుమూల గ్రామం నుంచి ఆల్ ఇండియా కార్యదర్శిగా ఎదిగిన వంగూరు రాములుకు గ్రామస్తులు అభివందనాలు తెలియచేశారు. తాడబోయిన శ్రీశైలం చిన్ననాటి నుండి కమ్యూనిస్టు భావజాలంతో విప్లవ పోరాటాల వైపు, రైతు కూలీలు, పోడుభూమి పోరాటాల వంటి అనేక కేసుల్లో జైలుకెళ్లారు. యువజన సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 2007లో సిఐటియు కేసముద్రం మండల కార్మిక సంఘం ఉద్యమంలోకి వచ్చి 2009 సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘంలో చురుకైన పాత్ర పోషిస్తూ కేసముద్రం మండలంలోని అన్ని గ్రామాలలో భవన నిర్మాణ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తూ మండల కార్యదర్శిగా 2010 నుండి 2014 వరకు పని చేశారు. సెంటర్ ట్రేడ్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులుగా, కార్యదర్శిగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, 2014 కేసముద్రంలో మహబూబాబాద్ తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మొదటి మహాసభలో కోశాధికారిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా 2017 జిల్లా మహబూబాబాద్ లో జరిగిన మహాసభలో జిల్లా అధ్యక్షునిగా, రెండు పర్యాయాలు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ జిల్లాలోని 18 మండలాల మండల కమిటీలు ఉండగా జిల్లాలోని కార్మికుల లేబర్ కార్డులు, వారి సమస్యలపై ప్రధానపాత్ర పోషిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. 2026 ఫిబ్రవరి 6 నుండి 8 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని శి కార్ పట్టణంలో జరిగిన సిడబ్ల్యుఎఫ్ఐ ఆల్ ఇండియా 11 మహాసభలో జాతీయ కమిటీ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా తాడబోయిన శ్రీశైలంకు గ్రామస్థాయి నుండి ఆల్ ఇండియా కమిటీకి ఎన్నికైన సందర్భంగా గ్రామ ప్రజలు జిల్లాలోని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు అభినందనలు తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com